నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శనివారం | ఫిబ్రవరి 10, 2024 | www.navatelangana.com

పెద్ద బాలమ్మ మరణం కుటుంబానికి తీరనిలోటు : సీపీఐ(ఎం)



మిడ్జిల్ : టీఎస్ యూటీఎఫ్ జిల్లా నాయకులు నరసింహులు తల్లి పెద్ద బాలమ్మ మరణం కుటుంబానికి తీరని లోటని సీపీఐ(ఎం) జిల్లా కార్య దర్శి ఏ రాములు అన్నారు.మండల ంలోని వేముల గ్రామంలో నరసింహులుగారి మాతృమూర్తి పెద్దమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతదేహానికి పూల మాలవేసినివాళులర్పించారు. ఈకార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, మాదిగ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకులు వాడియాల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి చావరవి,హౌట్ల పత్రిక కన్వీనర్ మాణిక్య రెడ్డి, సీనియర్ నాయకులు కిష్టయ్య, జిల్లా అధ్యక్షులు వెంకటేష్ , ప్రధాన కార్యదర్శి రవి కుమార్,మండల మండల అధ్యక్షులువెంకటయ్య,ఉపాధ్యాయులు జానకమ్మ, ప్రేమలత, నాయకులు ప్రవీణ్ కుమార్, జంగయ్య,యాదయ్య, జాన్ పాస్టర్, పాల్గొన్నారు.

పది పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలి : డీఈఓ



నవతెలంగాణ - పెంట్లవల్లి

రానున్న పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని డిఈఓ గోవింద రాజు అన్నారు. పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేస్తూ వెనకబడిన వారిపై దృష్టి సారించాలని ఉపాధ్యాయులను గోవిందరాజు ఆదేశించారు. పెంట్లవెల్లి కొల్లాపూర్ మండల కేంద్రాలనీ జిల్లా పరిషత్ బాలికల బాలర ఉన్నత పాఠశాలలు కస్తూర్బా బాలికల విద్యాలయాలను శుక్రవారం డిఈఓ గోవిందరాజు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ప్రతి సబ్జెక్టులో విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని డీఈవో గోవిందరాజులు సూచించారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు తీసుకోవాలని ఉపాధ్యాయులకు డీఈఓ సూచించారు.

టెన్త్ టాలెంట్ టెస్ట్ ను విజయవంతం చేయండి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే పదో తరగతి టాలెంట్ టెస్ట్ ను విజయవంతం చేయాలని సుశ్రుత ప్రజా వైద్యశాల ఎండి గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రతిభ ,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ కోరారు. శుక్రవారం కరపత్రం ను గైనకాలజిస్ట్ సుశ్రుత ప్రజా వైద్యశాల ఎండి డాక్టర్ ప్రతిభ విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగనున్న పబ్లిక్ పరీక్షలకు మిమ్మల్ని సిద్ధం చేసేందుకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు మోడల్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విద్యారంగ సమస్యల పరిష్కారానికి అనునిత్యం పోరాటాలతో ముందుకు వెళుతున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థులను చదువులో కూడా ముందుంచాలన్నారు. ఫిబ్రవరి 18వ తేదీన జిల్లా_స్థాయిలో 10వ తరగతి విద్యార్థులకు మోడల్ పరీక్ష నిర్వహిస్తుమని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ ప్రముఖ విద్యావేత్త చుక్క రామయ్యచే రూపొందించబడుతున్న ప్రశ్నాపత్రం 100 మార్కులతో జనరల్ సైన్స్ 15 బైలాజికల్ సైన్స్ 15, గణితం 30, సోషల్ స్టడీస్ 20 ,ఇంగ్లీష్ 10, తెలుగు 10, మొత్తం 100 మార్కులు బిట్స్ రూపంలో ఉంటుందన్నారు. వీటితోపాటు మండలంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఇద్దరికీ బహుమతులు ఇస్తామన్నారు. అదేవిధంగా విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలని లక్ష్యంతో ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తున్న మోడల్ పరీక్ష నిర్వహిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్నీ వివరాలు కోసం 9948241926,9705985813 కు వివరాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భరత్,నందు,రాము పాల్గొన్నారు.

'ఎస్సైపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ- మహబూబ్ నగర్

నాపై వాడియాల గ్రామానికి చెందిన వారు దాడి చేసి వారికి అండగా ఉన్న మిడ్జిల్ ఎస్సై పై చట్టపరం చర్యలు తీసుకొని నన్ను చంపడానికి ప్రయత్నించిన వారి నుండి రక్షణ కల్పించాలని బండారు లక్ష్మయ్య జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. శుక్రవారం ఎస్పీని కలిసి అనంతరం వారు మాట్లాడుతూ మాది మిడ్జిల్ మండలంలో వ్యవసాయ పనులు చేసుకుంటూ బతుకుతున్నానని ఎస్పీకి వివరించారు. రెండు రోజుల క్రితం వాడాల గ్రామానికి చెందిన కొందరి ఎద్దులు నా ఎద్దులు మధ్య ఘర్షణ లో ఆయా ఆ గ్రామ ఎద్దులు గాయపడినట్లు వారు తెలిపారు.ఇదే విషయంపై గ్రామములో పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టి గాయపడ్డ ఎద్దులకు పశు వైద్యుల ద్వారా వైద్యం చేసి ఖర్చు నువ్వే భరించాలని తీర్మానించాలని తెలిపారు. పెద్దల మాట ప్రకారం గాయపడ్డ ఎద్దుల యజమానులకు 5000 రూపాయలు ఇచ్చి పశు వైద్య అధికారి చేత వైద్యం చేయించానని తెలిపారు. అంతటితో తృప్తి చెందకు చెందని వాడాల గ్రామస్తులైన బి మల్లేష్ , టేలి వీరయ్య, నూనె మల్లయ్య , బెలే మల్లయ్య నేను పొలం దగ్గర ఉండగా 5 మోటారు స్టార్టర్లు నా పొలంలో పెట్టి మాయి దొంగిలించి వచ్చిన అంటూ అకారంగా దాడి చేసి చెట్టుకు కట్టేసి విపరీతంగా వేధించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.అక్కడికి వచ్చిన పోలీసులు చూస్తూ ఉండిపోయారు తప్ప వారిని అరెస్టు చేయలేదని తెలిపారు.నన్ను పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి ఎస్సై ముందు ఎంత వేడుకున్న నేటికీ వారి పైన కేసు నమోదు చేయలేదని పైగా నాపైన కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొవాలన్నారు.

విద్యార్థులకు అల్పాహారం పంపిణీ

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

పది తరగతి పరీక్షలలో మొదటి ర్యాంకు తెచ్చుకున్న వారికి ప్రత్యేక బహుమతులను ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అందజేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని పాఠశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న విషయం తెలుసుకొని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకు అల్పాహారం పంపిణీనిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ మాట్లాడుతూ ఈ అల్పా హారం పంపిణీ కార్యక్రమం మన మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు అభీష్టం మేరకు చేపట్టామన్నారు.పేద విద్యార్థులు, చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేకత నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇంత శ్రద్ధ చేసుకుంటున్న ఉపాధ్యాయులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పదో తరగతి లో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థికి నగదు బహుమతి అందిస్తానని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఆదెర్ల వెంకటేశ్వరరెడ్డి, గంట్రావు పల్లి మాజీ సర్పంచ్ చిన్నయ్య వెన్నచర్ల ఎంపీటీసీరవికుమార్, యాపట్ల రమేష్ ,మాజీ వార్డు మెంబర్ యల్లయ్య , పాఠశాల ప్రధానోపాధ్యాయులు మదిలేటి, పాఠశాల సిబ్బంది వి. ప్రమీల, శాహిన్ బేగం,,శారద,స్వాతి, నందీశ్వర్ ,సాయి శంకర్,దేవయ్య ,వెంకట స్వామి గౌడ్,వెంకటశంకర్ ,హాఫీజ్ ఖాన్,స్వేత ,తదితరులు పాల్గొన్నారు.



ఇసుకాసురుల ఇష్టారాజ్యం

- ఇసుక తరలింపు అధికారుల చలువే
- తాడూరు మండలం పొల్మూరులో అక్రమంగా ఇసుక తరలింపు
- పోలీసులది ప్రేక్షకపాత్ర
- వాల్టా చట్టానికి తూట్లు
- గతంలో రాత్రిపూట తరలించేవారు... ఇప్పుడు బహటంగా పగటిపూటనే
- చోద్యం చూస్తున్న మైనింగ్ రెవెన్యూ, పోలీసుల శాఖలు
- ఆందోళనలో ప్రజలు

మేడిపూర్ మండలం పొల్మూరు గ్రామ సమీపాన ఉన్న దుందుబీ నది నుండి ఇసుక తీయడానికి వారం రోజులగా ప్రయత్నాలు చేస్తున్నారు. పోలీసులు, మైనింగ్ అధికారలు, కలెక్టర్లతో పాటు వచ్చి బలవంతంగా ఇసుకను తరతంచేందకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక్కడి నుండి ఇసుకను తీస్తే... మా పంట పొలాలు బీళ్లుగా మారుతాయని ముఖ్యంగా మా ఊరు దుమ్ముతో ఆనారోగ్యాల బారిన పడుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

మొన్నటి వరకు రహస్యంగా తరలించే ఇసుక అక్రమణ దారులు ఇప్పుడు పట్టపగలు తీసుకెళ్లడానికి అనుమతులతో గ్రామాలకు వస్తున్నారు. ప్రభుత్వ నిర్మాణాలైన చెక్‌డ్యాంలు, జాతీయ రహదారి వెంట ఉన్న నిర్మాణాల కోసం ఇసుకను తరలిస్తున్నామని చెబుతున్నారు. ఇక్కడి ప్రకృతిని ధ్వంసం చేసి ఇసుక తరలించడం ఎంతవరకు సమంజసమని సమీప గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఇక వచ్చిందంటే చాలు నదిసమీపంలో ఉన్న గ్రామాల మధ్య నుంచి ఇసుకను తరలించడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదివరకు రాత్రిపూట మాత్రమే ఇసుకను తరలించేవారు. అది ఎడ్లబండ్లతో తరలించి ఒక దగ్గర డంపు చేసి అక్కడి నుంచి ట్రాక్టర్లతో గుట్టుచప్పుడు గాకుండా తీసుకెళ్లెవారు. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. పట్టపగలే అధికారుల కళ్లముందే ఇసుకను తరలిస్తున్నారని పలువురు ఆరోపించారు. ఇసుక తరలింపులో మైనింగ్, పోలీసు, రెవెన్యూ శాఖల ప్రమేయం ఉందనే విమర్శలు కూడా వస్తున్నాయని సమాచారం. ఇసుకను తీయడం వల్ల బోరుబావులు పూర్తిగా డ్రై అవుతున్నాయి. దీంతో స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించకపోవడం వల్లనే మాఫియా విచ్చలవిడిగా పెట్రేగిపోతుందని రైతు సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

దుందుబి నది ఇసుక అక్రమాలకు కేరాఫ్‌గా మిగిలింది. రెండు జిల్లాల గుండా పోయే పెద్దవాగులో కోట్ల క్యూబిక్ మీటర్ల ఇసుక మేటలు ఉన్నాయి. ఈ వాగును ఆధారంగా రైతులు తమ పొంట పొలాలకు సాగునీరు అందిస్తూ... పంటలు సాగు చేసుకుంటున్నారు. అధికారిక లెక్కల ప్రకారం ఈనది ఆదారంగా లక్ష 50 వేల ఎకరాలలో వరి, మిర్చి, వేరుశనగ వంటి పంటలు సాగువుతాయి. ఇసుకను తరలించడం వల్ల దుందుబీ ఆయకట్టు బీళ్లుగా మారే అవకాశాలు ఉన్నాయి. దుందుబీ నది నుంచి ఇసుకను తీయడం వల్ల మేడీపూర్, నెల్లికుదురు ఆవంచ, సిర్సవాడ వంటి గ్రామాలల్లో సాగు పడిపోయింది. తాజాగా ఇసుక రవాణా విచ్చలవిడిగా కొనసాగుతోంది. కల్వకుర్తి మండలం రఘుపతిపేట, పోతిరెడ్డిపల్లి, తెలకపల్లి మండలం రామగిరి, నడిగడ్డ , ఉప్పునుంతల మండల పరిధిలో కంసాన్‌పల్లి, డిండిచింతపల్లి గ్రామాల పరిధిలో రాత్రింబగుళ్ల ఇసుకను తరలిస్తున్నారు. ఒక ట్రాక్టరు బయట రూ. వేలకు అమ్ముకుంటున్నారు. గతంలో పోలీసుల కళ్ల కప్పి తరలించేవారు. ఇప్పుడు రాత్రి పగలు తేడా లేకుండా యదేచ్ఛగా మాపియా అక్రమాలకు పాల్పడుతోంది. రోజుకు 500 ట్రాక్టర్ల ఇసుకను తరలిస్తున్నట్లు తెలుస్తోంది. పోలీసులు, రెవెన్యూ మైనింగ్ శాఖలు మామూళ్ల మత్తులో ఉంటూ ఇసుక అక్రమాలకు సహకరిస్తున్నారనే విమర్శలున్నాయి.చిన్న ఘటనలకే తెగ హడావుడి చేసే పోలీసులు ఇసుక తరలింపు పట్ల ఉపేక్ష ప్రదర్శిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఎస్పీ, కలెక్టర్ స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు కోరారు.

మా ఊరును ముంచకండి

మాఊరు ఆదెరువు దుందుబీనది. అయినా ప్రభుత్వం అస్పత్రికి ఇసుక తరలిస్తున్నారు. మా ఊరు మొత్తం దుమ్ములో కురుక పోతుంటే అధికారులు ఇక్కడి నుండే తరలిస్తామని చెప్పడం భావ్యం కాదు.మా ఊరునుంచి గాకుండా ఇతర ప్రాంతాల నుంచి ఇసుక తరలిస్తే...మాకు ఎటువంటి అభ్యంతరం లేదు.

ఆశోక్‌రెడ్డి, మోహన్‌రెడ్డి రైతులు, పొల్మూరు, తాడూరు మండలం

ఇసుకను అక్రమంగా తరలించడం నిలిపేయాలి

దుందుబీ నదినుండి ఇసుకను అక్రమంగా తరలించడం నిలిపేయాలి. ముఖ్యంగా పోలీసుల చోద్యం వల్లనే ఇసుక తరలిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇసుక తరలించడం వల్ల ఫిల్టర్ పాయింట్లు డ్రై అవుతాయి. దీంతో పంట భూములు బీళ్లుగా మారుతాయి. ఇప్పటికైనా పోలీసులు రెవెన్యూ , మైనింగ్ శాఖలు స్పందించి ఇసుక అక్రమాలను అరికట్టాలి. లేనిచో రైతులు తీవ్రంగా నష్టపోతారు.

సి. బాల్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, నాగర్‌కర్నూల్

ఆశాలకు వేతనాలను వెంటనే విడుదల చేయాలి : సీఐటీయూ





నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఆశా వర్కర్ల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దీప్లా నాయక్, నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు.శుక్రవారం జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. జిల్లాలోని పనిచేస్తున్న ఆశ వర్కర్లకు పెండింగ్లో ఉన్న రెండు నెలల పారితోషికాలను ఇప్పటివరకు రాలేదని తక్షణమే విడుదల చేయాలని కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ ఏవో శంకర్ గారికి వినతి పత్రం మీరు ఇచ్చిన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేసే దానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దీప్లా నాయక్, నల్లవెల్లి కురుమూర్తి ధర్నాలో పాల్గొని మాట్లాడుతూ నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఆశలకు ఫిక్స్ వేతనం చేస్తామని చెప్పడం జరిగిందన్నారు. డిసెంబర్ జనవరి రెండు నెలల పారితోషకాలు ఇప్పటివరకు రాలేదని ఆశలు అందరూ పేద కుటుంబాలకు చెందిన వారని ఇలాంటి వారికి పారితోషకాలు ఇచ్చేది అది తక్కువ అయినా నెలల తరబడి ఆపితే ఆర్థికపోషణ ఇబ్బంది కలుగు తుందని వారు మండిపడ్డారు. గత ప్రభుత్వం ఆశలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటిని అమలు చేయలేదని పెట్టి చాకిరి చేయించుకున్నారన్నారు కానీ ఆశలకు మాత్రం వారి సమస్యలను పరిష్కరించలేదన్నారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఆశలకు ఇచ్చిన హామీలను అమలు వెంటనే చేయాలని ఆరోగ్యారెంటీలు అమలులో సర్వేలను చేయించాలని ఆలోచన పని భారాన్ని పెంచుతున్నారన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడ్డాక మా యొక్క ఆశా కార్మికుల సమస్యలను పనిభారాలను తగ్గిస్తారు అనుకుంటే ఇంకా వారికి పని భారం పెంచుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం చేయాలని డిమాండ్ చేశారు. పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా రిటైర్మెంట్ ఐదు లక్షల అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆశా కార్మికులతో వివిధ రకాలైన రికార్డులను పెట్టాలని అధికారులు వేధింపులు పెడుతున్నారని తెలిపారు. ఆ వేధింపులను తక్షణమే ఆపాలని వారు డిమాండ్ చేశారు. తక్షణమే ఆశా కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నూతన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ టౌన్ కార్యదర్శి జి రాజ్ కుమార్, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు సావిత్రి, యాదమ్మ ,పద్మ, అమృత, రాజేశ్వరి, మహేశ్వరి, మల్లీశ్వరి, బాల సరస్వతి, లక్ష్మి వీరితోపాటు 400 మంది ఆశా కార్మికులు పాల్గొన్నారు.

ప్రజలకు మేము జవాబుదారీ గా ఉంటాం

- ఎమ్మెల్యే యెన్నెం శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్రంలో మూడో సారి అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు జవాబు దారీగా ఉంటామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం అసెంబ్లీలో స్పీకర్ ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే అంశంపై ఆయన మాట్లాడుతూ తెలం గాణ ఇచ్చిన స్ఫూర్తి తో హామీ లను పూర్తిగా అమలు చేస్తామన్నారు. గత ప్రభు త్వం సచి వాలయం లో జరగాల్సిన పరి పాలన ఫాంహౌస్ లో నడిపిం చిందని ఆరోపించారు.అవినీతి రహిత సమాజం కోసం ఎంతటి వారిపైన అయిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అభివృద్ధి కి పాటు పడతామని తెలిపారు. 2014, 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన మ్యానిఫెస్టో లోని హామీలు 420 ఆయన అభివర్ణించారు.ముఖ్యమంత్రిగా తొలి పర్యటన తోనే దావోస్ 40 వేల కోట్ల పెట్టుబడితో వచ్చారంటే బిఆర్ఎస్ నాయకులకు మింగుడు పడలేదన్నారు. ముఖ్యమంత్రి భాషపై ట్రోల్ చేరడం బాధాకరం అని ఆయన మండిపడ్డారు. అదే దావోస్ లో ఆంగ్లంలో ఎంతో ప్రావీణ్యం ఉన్న తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ తమిళంలో నే ప్రసంగించారు అని ఆయన గుర్తు చేశారు. గురుకులాల పేరున అద్దె భవనం లోనే కొనసాగిస్తున్నారని తెలిపారు.20 వేల మంది ఉపాధ్యాయులు రిటైర్మెంట్ అయితే ఇప్పటి వరకు ఒక్క టీచర్ పోస్టు నింపక పోగా, 9 వేల మంది విద్యా వాలంటీర్లను ఉన్న ఫలంగా తొలగించిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిది అని, పాఠశాల పనితీరు లో 36 రాష్ట్రాలలో మనం 31వ స్థానం, మౌళిక సదుపాయాలు కల్పించడం లో 32 వ స్థానంలో, లెర్నింగ్ ఔట్ కమ్ లో 35 వ స్థానంలో మన తెలంగాణ రాష్ట్రం ఉందంటే బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఇది అని ఆయన చెప్పారు .

మాజీ సర్పంచ్ పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

నిందితులపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాని దళిత ప్రజా సంఘాల అన్నారు. హన్వాడ మండలం తిరుమలగిరి చెందిన దళిత నాయకులు మాజీ సర్పంచ్ బాలకృష్ణయ్య వారి కుమారుడు విజయ కుమార్ పై ఇబ్రహీంబాద్ కి చెందిన కొత్త అంజిల్ రెడ్డి వారి కుమారుడు హర్షవర్ధన్ రెడ్డిలు కలిసి ప్రణాళిక బద్ధంగా దాడి చేసి చంపే ప్రయత్నం అరెస్టు చేయాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి. శుక్రవారం నిందితులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పి శంకర్‌కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 35 సంవత్సరాల నుంచి దళిత బాలకృష్ణయ్య తో పాటు గ్రామంలోని 12 మంది వ్యవసాయదారులు పంట పొలాలకు బాట ఉండేది అట్టి బాటను మొదట చివర అలాగే ఉన్నది మధ్యలో ఇబ్రహీంబాద్ గ్రామానికి చెందిన అంజిల్ రెడ్డి తరాల నుండి ఉన్నటువంటి దారిని /పానాదిని ఆక్రమించుకొని ఇటుక బట్టీల పరిశ్రమ ఏర్పాటు చేశారని తెలిపారు.12 కుటుంబాల సాగు దార్రా 20 ఎకరాలకు బాట లే కుండా చేశారని, విషయం స్థానిక ఎంఆర్ఓ కు ఫిర్యాదు చేయగా సర్వే చేస్తే చుట్టుపక్కల వాళ్ళు అందరూ 35 ఏళ్ల నుంచి బాట ఉందని చెప్పారు రెవెన్యూ అధికారులు మోకాపై పంచనామా చేసి నివేదిక కూడా ఇచ్చారని తెలిపారు. దౌర్జన్యంగా బాటన ఆక్రమించుకొని, బాలకృష్ణయ్య అతని కుమారునిపై దాడి చేసిన అంజిల్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి లపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలన్నారు.కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్టగళ్ళ వెంకటయ్య, దక్షిణ తెలంగాణ ఎమార్పీఎస్ అధ్యక్షుడు మల్లెపోగు శ్రీనివాసు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య , , డిబిఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు ఎం ఆనందు, తెలంగాణ సర్వీస్ వర్కర్స్ యూని యన్ జిల్లా నాయకులు ఎం శ్రీనివాసులు, బాధితులు బాలకృష్ణయ్య, దళిత నాయకులు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మరో జలయజ్ఞం కొడంగల్ ఎత్తిపోతల పథకం

- జీఓ 14 విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- ప్రజాపాలనకు నిధర్శనం ఈ ప్రాజెక్టు
- సీడబ్ల్యూసీ మెంబర్ మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

టీఎంసీల నీటిని మాత్రమే వినయోగించుకున్న అసమర్థ పాలన బీఆర్ఎస్‌ది అని సీడబ్ల్యూసీ మెంబర్ మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తీసుకొచ్చిన మరో జలయజ్ఞంలో బాగంగా కొడంగల్ నారాయణపేట ఎత్తిపోతల పథకానికి జీఓ నెంబరు 14 తీసుకొచ్చామని మాజీ ఎమ్మెల్యే సిడబ్ల్యూసి మెంబరు వంశీచంద్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలన పట్ల తమ చిత్త శుద్దిని నిరూపించుకుంటున్నామని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ఉమ్మడి రాష్ట్రంలో ఇదే లిఫ్టుకోసం జీఓ 69 తెస్తే తెలంగాణ ప్రభుత్వం దాన్ని తొక్కి పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పథకం ద్వారా మక్తల్ నారాయణపేట, కొడంగల్ నియోజకవర్గాలకు తాగు,సాగునీరు అందే అవకాశాలు ఉన్నాయని ఆయన ఆశాబావం వ్యక్తం చేవారు. ప్రాజెక్టు పూర్తి చేయడానికి 2945.50 కోట్లు కెటాయించారని గుర్తు చేశారు. లక్ష ఎకరాలకు సాగు నీరు ఇవ్వడమే లక్ష్యంగా తెచ్చిన ఈ ప్రాజెక్టుతో ఈ ప్రాంతంలో సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరాకు నీరు అందిస్తామని ఆయన దీమా వ్యక్తం చేశారు. గత పాలకులు పాలమూరు రంగారెడ్డి పనుల్లో 80 శాతం నిధులు ఖర్చు చేసి ఆమేరకు సాగునీరు ఎందుకు ఇవ్వలేకపోయారని నిలదీశారు. ప్రాజెక్టుల రీడిజైన్ చేసి జేబులు నింపుకున్నారు తప్ప పనులు పూర్తి చేయలేదని అన్నారు. మన రాష్ట్రానికి 570 టిఎంసీలు రావల్సి ఉండగా 299 టిఎంసీలకే ఎందుకు ఒప్పందం కుదుర్చుకున్నారని ప్రశ్నించారు. 2014 నుండి 2023 వరకు ఏడాదికి కేవలం 212 టీఎంసీల నీటిని మాత్రమే వినయోగించుకున్న అసమర్థ పాలన బీఆర్ఎస్‌ది అన్నారు. కెటాయింపుల విషయంలో ఆంధ్రపాలకలు వత్తడికి తలొగ్గి తెలంగాణను నిలువునా ముంచారని ఆయన అన్నారు. మీడియా సమావేశంలో దేవరకద్ర ఎమ్మెల్యే మదుసుధన్‌రెడ్డి, జహీర్‌అక్తర్, లక్ష్మన్‌యాదవ్ పలువురు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సైన్స్ పోటీలకు బుజ్జమ్మ ఎంపిక



నవతెలంగాణ- మరికల్

మండలం తీలేరు ప్రాథమికోన్నత పాఠశాల ఎనిమిదవ తరగతి విద్యార్థి బుజ్జమ్మ రాష్ట్రస్థాయి సైన్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టీ.అనురాధ తెలిపారు.జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని ఎస్సీఈఆర్టి వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా స్థాయి సైన్స్ పోటీలలో పాటల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి విద్యార్థి బుజ్జమ్మ ఎంపికైయ్యారని పాఠశాల హెచ్ఎం తెలిపారు.ఒక మారుమూల పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయి సైన్స్ పోటీలకు ఎంపిక కావడం పట్ల గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాల హెచ్ఎం పనితీరును, కృషిని గ్రామ ప్రజలు అభినందించారు.

నవతెలంగాణ
2
వనపర్తి
శనివారం | ఫిబ్రవరి 10, 2024 | www.navatelangana.com

బీఎస్పీ ఆధ్వర్యంలో ఎస్ఐకి ఘన సన్మానం



మదనాపురం : మదనాపురం మండల నూతన ఎస్ఐ కె.శేఖర్ రెడ్డిని దేవరకద్ర నియోజకవర్గ బీఎస్పీ నాయకులు శుక్రవారం పోలీస్ స్టేషన్లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ అంశాలపై, మండల బీఎస్పీ మనుగడపై ఎస్సైకి నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ కార్యదర్శి చిన్న కురుమన్న, మండల అధ్యక్షులు బురాన్,మండల కోశాధికారి బాలయ్యమండల కార్యదర్శి చింతకాయల రాములు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

వనపర్తి : తెలంగాణ గురుకుల ప్రవేశ పరీక్ష (ఐదవ టీజీ సెట్ -2024)ను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) తిరుపతిరావు ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని అదనపు కలెక్టర్ చాంబర్‌లో పరీక్ష ఏర్పాట్లపై 11 సెంటర్ల చీఫ్ సూపరింటెండెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 11 ఆదివారం నిర్వహించే టీజీ సెట్ -2024(గురుకుల ప్రవేశ పరీక్ష) పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రశ్నాపత్రాల్ని పరీక్షా కేంద్రాలకు పోలీస్ ఎస్కార్ట్ సాయంతో తీసుకెళ్లాలని ఆదేశించారు. ఇన్విజిలేటర్లకు ముందస్తుగా శిక్షణ ఇవ్వాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తూ ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు ప్రయాణంలో ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక బస్సు సౌకర్యం, వేళల్లో మార్పులు చేయాలనీ ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం, తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఈ పరీక్షకు 3777 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ విక్రమసింహారెడ్డి, ఆర్ సి విద్యుల్లత, డి సి ఓ రవీందర్, 11 పరీక్ష కేంద్రాల చీఫ్ సూపర్డెంట్లు, పోలీసు, విద్యుత్, వైద్యఅధికారులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరం



పెబ్బేరు : ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ తూడుకుర్తి ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల పెబ్బేరులో శుక్రవారం సామాజిక కంటి పరీక్షా కార్యక్రమం నిర్వహించినట్లు ఇన్‌చార్జీ కళాశాల ప్రిన్సిపాల్ రంగస్వామి తెలిపారు. కళాశాలలో ఉండే దాదాపు 250 మంది విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి పరీక్షల అనంతరం దాదాపు 35 మంది విద్యార్థులకు కళ్లజోడు అవసరమవుతాయని వైద్యులు పేర్కొన్నారు. పదిమంది విద్యార్థులు మరొక్కసారి హాస్పిటల్లో డాక్టర్ ని కలవాల్సిందిగా సూచించారు.ఈ కార్యక్రమం కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ గంధం రంగస్వామి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం కళాశాల అధ్యాపకులు కేతావత్ దశరథ్ నాయక్, వైద్య సిబ్బంది రాజు, వెంకటయ్య, శ్రీనివాస్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందికి కళాశాల అధ్యాపకుల ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. ఇలాంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని కళాశాల ఇన్చార్జి ఇన్చార్జి ప్రిన్సిపల్ గంధం రంగస్వామి తెలిపారు.

ఐకేపీ వీఓఏల సమ్మె నోటీస్ అందజేత



ఆత్మకూర్ : అమరచింత మండల కేంద్రంలోని ఐకేపీవీఓఏలు శుక్రవారం ఏపీఎం.శ్రీనివాస్‌కి సంఘం అధ్యక్షులు రంగన్న ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.ఎన్.రమేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ఐకేపీవీఓల బకాయి వేతనాలు చెలించాలని, సమ్మె కాలం నాటి వేతనాలు వెంటనే ఇవ్వాలని కోరారు. వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగా భద్రత కల్పించాలని, గ్రామ సంఘము గ్రేడింగ్ తో సంబంధం లేకుండా వీవోఎల వేతనాలు వ్యక్తి గత ఖతలకి చెలించాలని డిమాండ్ చేశారు. వీవోఎలకు జరుపుతున్న రివ్యూ మీటింగ్ ప్రత్యక్షంగా కాకుండా ఆన్లైన్లో జరపాలని కోరారు. కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలి కోరారు. ఈ కార్యక్రమంలో ఐకేపీవీఓఏలు చంద్రకళ, మాధవి, కె. వరలక్ష్మి, కె.రాధా, తదితరులు పాల్గొన్నారు.

వాహనాల దారి మళ్లింపు



- రోడ్డు పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ కరుణ శ్రీ సాయి

పెబ్బేరు : చౌడేశ్వరి దేవీ జాతర సందర్భంగా వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా ఉండేందుకు వీలుగా పీజేపీ కెనాల్ వెంట సంత మార్గంలో వాహనాలు వెళ్లేందుకు మార్గాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి తెలిపారు. శుక్రవారం కమిషనర్ ఆదిశేషుతో కలిసి వాహనాలు వెళ్లే మార్గాలను పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి,కమిషనర్ యువ నాయకులు మేకల ఎల్లయ్య , ఏఈ రమేష్ నాయుడు పాల్గొన్నారు.

కబడ్డీ సబ్ జూనియర్ జట్ల ఎంపిక

ఆత్మకూరు : ఈ నెల 11న (ఆదివారం) ఉదయం ఎనిమిది గంటలకు వనపర్తి జిల్లా సబ్ జూనియర్స్ బాల బాలికలు, సీనియర్ పురుషుల కబడ్డీ జట్లను ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వెంకట్ రెడ్డి, డాక్టర్ ఎం రాము తెలిపారు. ఈ ఎంపికలు ఆత్మకూరు మండలం మూలమల్ల గ్రామంలో శ్రీ దేశాయి సరళా దేవి లక్ష్మారెడ్డి క్రీడా ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు తెలిపారు .ఎంపికైన సబ్ జూనియర్ క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో ఈనెల 16.2.2024 నుంచి 19-02-2024 వరకు సూర్యాపేట జిల్లా మల్లారెడ్డిగూడెం మండలం చింతలపాలెం గ్రామంలో జరుగుతాయి .ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు బోనఫైడ్ సర్టిఫికెట్, పదవ తరగతి మార్కుల మెమో, ఆధార్ కార్డు తప్పకుండా తీసుకొని రావాలి. సబ్ జూనియర్ బాలురు %డ% బాలికలు 55 కేజీలు , 16 సంవత్సరాల వయసు లోపల (20-03- 2008 తర్వాత పుట్టిన వారై ఉండాలి) ఉన్నవారు మాత్రమే పాల్గొనవలసిందిగా జనరల్ సెక్రటరీ డా. ఎం రాము ఈ సందర్భంగా తెలియజేశారు. సంప్రదించాల్సిన నెంబర్లు: 9010161779.



పెండింగ్ పారితోషకాలను చెల్లించాలి : సీఐటీయూ

- కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్ల ధర్నా
- తహసీల్దార్‌కు సమ్మె నోటీసు అందజేతు

నవతెలంగాణ - వనపర్తి : పెండింగ్ లో ఉన్న తమ పారిదోషిగాలను వెంటనే చెల్లించాలని వనపర్తి జిల్లా పరిధిలోని ఆశా వర్కర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధం సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పాల కేంద్రం మరికుంట నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బుచ్చమ్మ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, మండ్ల రాజు, పుట్ట అంజనేయులు, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కే సునీతలు పాల్గొని ప్రసంగించారు. పెండింగ్లో ఉన్న రెండు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని, ఆశావర్కర్లతో అదనపు పనులు చేయించరాదన్నారు. అదనపు పనులకు అదనపు పారితోషకం ఇవ్వాలని సమ్మె సందర్భంగా అక్టోబర్ 9న తొమ్మిది నెల అధికారులు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశాలకు పారితోషకం రూ.18 వేలు నిర్ణయించి ఇవ్వాలన్నారు. 2021 జులై నుంచి డిసెంబర్ కు ఆరు నెలల పీఆర్సీ ఏరియాస్ వెంటనే చెల్లించాలన్నారు. కేంద్రం చెల్లించిన కరుణ రిస్కు అలవెన్సులు నెలకు 1000 చొప్పున 16 నెలల బకాయిలు వెంటనే ఇవ్వాలన్నారు. ఆశలకు పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. పని భారం తగ్గించాలని, ఆశలకు ప్రమాద బీమా సౌకర్యం ఐదు లక్షలు ఇవ్వాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని, అభయా అస్తం, మహాలక్ష్మి తదితర సంక్షేమ పథకాలన్నింటినీ ఆశలకు వర్తింపచేయాలన్నారు. అధికారుల వేధింపులు ఆపాలని, ఏఎన్ఎం ,జీఎన్ఎమ్ పోస్టులు ఆశావర్కర్లకు ప్రమోషన్ కల్పించాలని వెయిటేజ్ మార్కులు నిర్ణయం చేయాలన్నారు. ఆశా వర్కర్ల దహన సంస్కారాలకు రూ.50 వేలు ఇవ్వాలన్నారు. టీబీ స్ఫుటం డబ్బాలను ఆషాలతో మోహించే పనిని రద్దు చేయాలన్నారు. జాబ్ చాటు విడుదల చేయాలని, 32 రకాల రిజిస్టర్ లను వెంటనే ప్రింట్ చేసి ప్రభుత్వమే సప్లై చేయాలన్నారు. క్వాలిటీతో కూడిన ఆశలకు యూనిఫామ్ లు ఇవ్వాలని, ప్రసూతి సెలవులపై ఉత్తర్వులు వెంటనే జారీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆశా కార్యకర్తలను ఐక్యం చేసి, సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున పోరాటాల నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం వినతి పత్రాన్ని వనపర్తి జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ



కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము, సీఐటీయూ జిల్లా నాయకులు నందిమల్ల రాములు., ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు భాగ్య, ఇందిరా, శ్యామల, జ్యోతి, లక్ష్మీదేవి, సుజాత , లావణ్య రేణుక, అనసూయ, జిల్లాలోని ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయండి : కేవీపీఎస్

వీపనగండ్ల: ఫిబ్రవరి 16వ తేదీన గ్రామీణ బంధు కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలనికోరుతూ తెలంగాణ రైతు సంఘం కేవీపీఎస్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో కరప త్రాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు ఖాజా హుస్సేన్ మాట్లాడుతూ ఏటా దేశంలో 9 కోట్ల ఎకరాల్లో పంటలు ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోవడం జరుగుతుందన్నారు తెలంగాణ రాష్ట్రంలోనే గత పది సంవత్సరాల కాలంలో కరువులు వరదల వల్ల 28,550 కోట్ల విలువ గల పంటలు నష్టపోవడం జరిగిందన్నారు. వీపనగండ్ల మండలంలో విస్తారంగా ఉన్న మామిడి తోటలు గత నాలుగు సంవ త్సరాల నుంచి వివిధ తెగుళ్ల వల్ల మామిడి అధిక ఉత్పత్తి లేకపోవడం సరైన ధరలు లేకపోవడంతో నష్ట పోవడం జరుగుతుందని వారికి నష్టపరిహారం చెల్లిం చాలన్నారు. మండల కేంద్రంలో మామిడి మార్కెట్ సౌ కర్యం కల్పించాలని డిమాండ్ చేశారు కేంద్ర బిజెపి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఉపాధి పని దినాలను పెంచి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్



మండల నాయకులు రవి ప్రసాద్ ప్రజా సంఘాల నాయ కులు వెంకటయ్య బిచ్చన్న శంకర్ తదితరులు పాల్గొన్నారు

వీపనగండ్ల : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా జాయింట్ ప్లాట్ ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16వ తేదీన భారత స్థాయిలో కార్మికుల సమ్మెతో పాటు గ్రామీణ భారత్ బంద్ పాటించాలని నిర్ణయించాయని, అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర కార్మిక ఉద్యోగ సంఘాల అనుబంధ యూనియన్ గా ఉన్న ఐ సి డి ఎస్ బడ్జెట్ పెంచాలని, అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరుతూ ఈ జాతీయ సమ్మె తో పాటు, గ్రామీణ బంద్ లో భాగస్వాములు కావడం జరుగుతుందని సమ్మెకు సంబంధించిన నోటీసును తహసీల్దార్ వరలక్ష్మికి సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ బాల గౌడ్ , తెలంగాణ అంగన్వాడీ వర్కర్స్ వెల్ఫేర్ యూనియన్ జిల్లా నాయకురాలు నాబాయ్ మాట్లాడుతూ 16న జరిగే సమ్మెలో మండలంలోని వివిధ కార్మికులందరూ మండల మండల కేంద్రానికి 10 గంటల లోపు చేరుకోవాలని, అదేవిధంగా మండలంలోని అంగన్వాడీ టీచర్స్ వెల్ఫర్స్ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు బాలకృష్ణ చారి తెలంగాణ అంగన్వాడీ మండల నాయకురాలు సువర్ణ కమల మహేశ్వరి ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు



ఆస్తీపన్ను వసూళ్లలో వేగం పెంచాలి

- ప్రతి ఇంటికి తిరిగి నీటి సమస్యను తెలుసుకోవాలి
- పారిశుధ్యం,చెత్త సేకరణ పకడ్బందీగా జరగాలి
- 100 కమర్షియల్ ప్రాపర్టీ ట్యాక్స్ భవనాలను గుర్తించి పునఃపరిశీలన చేసి నివేదిక ఇవ్వాలి
- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్ లో ఉన్న ఆస్తి పన్ను, వాణిజ్య, నివాస వసూళ్లను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి వనపర్తి పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పట్టణంలో ఇప్పటివరకు కేవలం 27 శాతం మాత్రమే పన్ను వసూళ్ల జరిగాయని మార్చి గడువు లోగా వంద శాతం పన్ను వసూలు కు బృందాలను ఏర్పాటు చేసి వేగంగా పన్ను వసూళ్ల చేయాలని అధికారులకు ఆదేశంచారు. కమర్షియల్ ప్రాపర్టీ లకు సంబంధించి బిల్లులు వసూలు చేయడానికి మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలన్నారు.100 కమర్షియల్ ప్రాపర్టీ లను గుర్తించి వాటిని పునఃపరిశీలన చేయాలని ప్రతి ప్రాపర్టీ కి సంబంధించి పరిశీలిస్తున్న ఫోటోలు, వీడియోలు గ్రూపులో పెట్టాలని వాటికి సంబంధించిన నివేదికను ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మున్సిపాలిటీలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఇందుకు మున్సిపల్ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి తాగు నీటి సమస్య ఏమైనా ఉందా అని తెలుసుకొని వాటిని పరిష్కరించటంతో పాటు అట్టి నివేదికను ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. తాగునీటి సరఫరా పై తాను, అదనపు కలెక్టర్ నివాస ప్రాంతాల్లో అక్కడక్కడ పర్యటించి పరిశీలిస్తామని సమస్యలు ఉన్నట్లు తెలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. తాగునీటి సరఫరాలో ఏమైనా ఇబ్బందులు ఉంటే పరిష్కారం చేయాలనీ తెలిపారు. స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లో భాగంగా అధికారులు వార్డుల్లో తిరిగి ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకోవాలని సూచించారు. రోడ్ విస్తరణ పనులు కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులు పునఃప్రారంభమయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

అగ్రిగోల్డ్ లే-అవుట్ సంస్థకి నోటీసులు

వనపర్తి పట్టణ శివారులో నిబంధనలకు విరుద్ధంగా లే-అవుట్ వేసి ప్లాట్లు విక్రయించిన అగ్రిగోల్డ్ సంస్థకు లీగల్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 7 రోజుల్లో వివరణ ఇవ్వకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా వనపర్తి లో ఏర్పాటు చేసిన అన్ని లే-అవుట్ లను పరిశీలించాలని గ్రామ పంచాయతీ లేఅవుట్ అయిన లేదా మున్సిపల్ లేఅవుట్ అయిన నిబంధనల మేరకు వెంచర్ లో 10 శాతం ల్యాండ్ రిజిస్ట్రేషన్ గ్రామ పంచాయితీ లేదా మున్సిపాలిటీ పేరున చేసారా లేదా పరిశీలించాలని లేని పక్షంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, ఏఈలు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో ప్రజలకు ఇబ్బందులు రావొద్దు



వనపర్తి : వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో కానీ మున్సిపాలిటీలో కానీ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఐ.డీ. ఓసీ. కాన్ఫరెన్స్ హాల్ నుంచి " జిల్లా అధికారులతో కలిసి మున్సిపల్ కమిషనర్లు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవో లు, ఎంపీఓలు, మిషన్ భగీ రథ అధికారులతో వేసవిలో తాగునీటి సమస్య, మహాలక్ష్మి పథకం ఆన్లైన్ అప్లోడ్, ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాల పై వెబెక్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వేసవిలో గ్రామాల్లో , పట్టణాల్లో తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. హాబిటేషన్ వారీగా తాగు నీటి డిమాండ్ ఎంత, సప్లై ఎంత ఉందో రికార్డు చేయాలని సూచిం చారు. డిమాండుకు తగ్గ సప్లై లేకుంటే స్థానిక బోర్లు లేదా ఇతర వసతుల నుండి ఏ విధంగా నీరు సరఫరా చేయొచ్చు అనేది ప్రణాళిక చేసుకోవాలని తెలిపారు. మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంకులను నెలలో 3 సార్లు శుభ్రం చేయాలని, శుభ్రం చేసినప్పుడు రిజిష్టర్ లో నమోదు చేసి సాక్షులతో సంతకాలు చేయించాలని అన్నారు. ప్రతి నెల 1,11,21వ తేదీలలో ట్యాంక్ శుభ్రం చేయాల్సి ఉంటుందన్నారు. తాగు నీటి శుభ్రతకు మూడు నెలలకు సరిపడా బ్లీచింగ్, లైమ్ కొనుగోలు చేసి మోతాదు ప్రకారం వాడాలన్నారు. తాగునీరు ఎక్కడ వృథాగా పోకుండా ట్యాబ్‌లు బిగించాలని చెప్పారు. ఫిబ్రవరి 15వ తేదీన ప్రతేక గ్రామ సభ ఏర్పాటు చేసి గ్రామంలో మత్తు పదార్థాలు, గుట్కా వాడకం జరుగకుండా, దాని దుష్పరి ణామాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. మహాలక్ష్మి దరఖాస్తులను గడువులోగా ఇంటింటికీ వెళ్లి పరిశీలన పూర్తి చేసి ఆన్లైన్ లో నమోదు చేయాలనీ ఆదేశించారు. మహాలక్ష్మి పరిశీలన నెమ్మదిగా జరగటం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. యుద్ధప్రాతిపదికన పరిశీలన పూర్తి చేయాలని సూచించారు. డీపీఓ సురేష్, మిషన్ భగీరథ ఎస్. ఈ. జగన్మోహన్ రెడ్డి , ఈ. ఈ మేఘా రెడ్డి, డీ.ఆర్డీవో పీడీ నర్సింహులు, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, ఎంపీడీవో కు, ఎంపిఒ లు, ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు అధికారంలోకి రావడం ఖాయం

- పార్లమెంట్ పరిధిలో సమస్యలు సాకారం..
- కార్నర్ సమావేశంలో సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి, ఎమ్మెల్యే జీఎంఆర్



మదనాపురం : రాబోయే పార్లమెంట్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని సీడబ్ల్యుసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. మదనాపురం మండల కేంద్రంలో శుక్రవారం నాడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కాంగ్రెస్ న్యాయ యాత్రను చేపట్టి కార్నర్ సమావేశంలో మాటా డారు. పదేండ్ల పాలనలో కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజలను అరగోస పెట్టిందని, పథకాలను అమలు చేయకుండా కార్పొరేంట్ శక్తులకు అప్పనంగా ప్రజాధనాన్ని నరేంద్ర మోడి కూడ బెట్టారన్నారు.ఆర్థిక మాంద్యాన్ని దెబ్బ తీయడ మే కాకుండా,అధిక ధరలను పెంచుతూ మతాల మధ్య చిచ్చుల పెట్టీ పాలన సాగిస్తుందన్నారు. ఉద్యోగాలను భర్తీ చేయకుండా విస్మరించిందన్నారు.మహబూబ్‌నగర్ పార్ల మెంట్ పరి ధిలో కాంగ్రెస్ అభ్యర్థికి ఓట్లు వేసి ఎంపీగా గెలిపించాలని కోరారు. నూతన మండలంలో ప్రభుత్వ కార్యాలయాలకు నూతన భవనాలను నిర్మించి,వనపర్తి రోడ్ రైల్వే స్టేషన్లో ప్రధాన ఎక్స్ప్రెస్ రైళ్లను నిలిపేందుకు చర్యలు చేపడు తామని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... దేవరకద్ర నియోజకవర్గ ప్రజలందరూ తమను గెలిపించినట్లే పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గజ్జల నాగన్న, ప్రధాన కార్యదర్శి జగదీష్,ఉపాధ్యక్షులు వడ్డే కృష్ణ, ఓబీసీ మండల అధ్యక్షులు ఆవుల రాఘవేంద్ర, జిల్లా మైనారిటీ కార్యదర్శి ఖాజా మైనద్దిన్,ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.



రక్తదానం చేసి.. ప్రాణదాతలు కండి

ఆత్మకూరు : వనపర్తి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి రక్త నిధి కేంద్రంలో శుక్రవారం వనపర్తి పట్టణానికి చెందిన యువకులు స్వచ్ఛందంగా ముందు కు వచ్చి బ్లడ్ బ్యాంక్ లో రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాజ్ కుమార్, ప్రభా కర్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా వైస్ చైర్మన్ సయ్యద్ కలామ్ పాష, సభ్యులు గోనురు యాదగిరి, జిల్లా కోఆర్డినేటర్ ఆర్ రాజేం దర్‌కుమార్‌లు రక్తదాతను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా వైస్ చైర్మన్ సయ్యద్ కలాం పాషా మాట్లాడుతూ రక్త నిధి కేంద్రంలో రక్త నిలువలు ఆశాజనకంగా లేని కారణంగా రక్తహీ నతతో బాధపడుతున్న బాధితులకు అత్యం త దయనీయ పరిస్థితి నెలకొన్నందున విపత్తు వచ్చే దాకా ఆగకుండా పద్దెనిమిది సంవత్సరాలు దాటిన యువతీ, యువకులు స్వచ్ఛందంగా రక్త దానం చేయుటకు ముందుకు రావాలని ఏదో ఒక ప్రమాదం జరిగే వరకు ఆగకుండా అవసర మైనపుడు రక్తదానం చేయుటకు ముందుండాలని అన్నారు. ప్రమాదాలు ఎలా సంభవిస్తాయో ఎవరికి తెలియదని, ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రమాదానికి గురైన బాధితులకు అత్యవసర పరి స్థితుల్లో సరైన రక్త నిలువలు లేకపోతే పరిస్థి తులు ఎలా ఉంటాయో అర్థం చేసుకోవచ్చు అలా ంటి పరిస్థితులు రాకుండా రక్త నిధి కేంద్రాలలో ఇప్పుడే రక్తదానం చేసి రక్త నిల్వలు సమకూర్చు కుందాం జిల్లాలోని యువతి యువకులు 18 సం వత్సరాలు పైబడి 60 సంవత్సరాల వరకు 45 కేజీల బరువుండి ఆరోగ్యవంతులు సంవత్సరానికి నాలుగు సార్లు రక్త దానం చేయవచ్చని రక్తదానం చేయడం వలన ఆరోగ్యవంతులుగా ఉంటారని వనపర్తి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకులో మీరు ఎప్పుడైనా రక్తదానం చేయవచ్చని రక్తదా నం చేయుటకు రక్త దాన శిబిరాలు నిర్వహించేం దుకు 93 92 628256 లేదా 91 605 341 23 సెల్ ఫోన్ నెంబరుకు సంప్రదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రక్త నిధి సిబ్బంది లక్ష్మీపతి, రమేష్, తిరుపతయ్య, కార్తీక్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
శనివారం | ఫిబ్రవరి 10, 2024 | www.navatelangana.com



నిధులు మంజూరు చేయాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-అచ్చంపేట

అచ్చంపేట అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. ఎస్సీ రిజర్వుడు అచ్చంపేట నియోజకవర్గం అభివృద్ధి కొరకు శుక్రవారం హైదరాబాద్ అసెంబ్లీ ముఖ్యమంత్రి ఛాంబర్‌లో ఆయన సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పరిశ్రమలు, విద్య, వైద్యం, వ్యవసాయం, తాగినీరు, సాగునీటి రంగాలకు కేటాయించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. సీఎంను కలిసిన వారిలో అచ్చంపేట జడ్పీటీసీ మంత్రియా నాయక్, ఉప్పునుంతల కాంగ్రెస్ మండల అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి, నాయకులు గిరివర్ధన్ గౌడ్, ఉన్నారు.

పీవీ.నరసింహారావుకు భారతరత్న

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

తెలంగాణ బిడ్డ, భారత మాజీ ప్రధాని పీవీ.నరసింహారావుకు దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న దక్కడం పట్ల రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హయాంలో ప్రధాన మంత్రిగా దేశాభివృద్ధి కోసం అనేక సంస్కరణలు తీసుకువచ్చారని, ఆయన అమలు చేసిన ఆర్థిక సంస్కరణల వల్ల నేడు దేశం ఎంతో అభివృద్ధి చెందిందని ఆయన చేసిన సేవలను కొనియాడారు. దేశాన్ని అభివృద్ధి పథం వైపు పరుగులు తీయించడంలో పీవీ.నరసింహారావుది కీలక పాత్ర పోషించా రన్నారు. అలాగే మరో మాజీ ప్రధాని చరణ్‌సింగ్, హరిత విప్లవ పితామహుడు ఎంఎస్.స్వామినాథన్‌ను సైతం భారతరత్న వరించడం పట్ల మంత్రి సంతోషం వ్యక్తం చేశారు.

గ్రామ అభివృద్ధే నా లక్ష్యం : రాజశేఖర్‌గౌడ్

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండల పరిధిలోని చౌటబెట్లలో గ్రామ రహదారి ఇరువైపులా ఉన్న వ్యర్థాలను, కంప చెట్లను తొలగించాలని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరులు కాంగ్రెస్ యువ నాయకులు వంగ రాజశేఖర్ గౌడ్ శుక్రవారం మున్సిపల్ కమిషనర్ సొంటే రాజయ్యని కలిసి వివరించారు. ఈ సందర్భంగా వంగ రాజశేఖర్‌గౌడ్ వినతి మేరకు తక్షణమే స్పందించిన మున్సిపల్ కమిషనర్ సొంటే రాజయ్య గ్రామానికి జేసీబీనీ పంపించి గ్రామ రహదారి ఇరువైపులా ఉన్న వ్యర్థాలను, కంప చెట్లను తొలగించి శుభ్రపరిచారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించి తన సొంత ఖర్చులతో పూర్తి సహాయ సహ కారాలు అందిస్తున్న వంగ రాజశేఖర్ గౌడ్‌కి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గడ్డం కిరణ్, మురకొండ రాముడు, జగదీష్ గౌడ్, కోళ్ల రాముడు, మేణుగోండ కురుమయ్య, గడ్డం సతీష్ పాల్గొన్నారు.

సింగోటం రామన్న మృతదేహానికి నివాళి

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామానికి అబ్దుల్ కలాం ఫౌండేషన్ చైర్మన్ పుట్ట రాము(సింగోటం రామన్న) గురువారం హైదరాబాదులోని యూసుఫ్ గూడలో దుండగుల చేతిలో మరణించారు. సింగోటం రామన్న మృతదేహానికి శుక్రవారం హర్షన్న యువసేన తాలూకా అధ్యక్షులు వనపర్తి శివారెడ్డి, జ్యువెలర్స్ అధినేత రంగాపురం శివారెడ్డి మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రంగాపురం శివారెడ్డితో పాటు వనపర్తి జిల్లా బీఆర్ఎస్ యువ నాయకులు బడా అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

కందనూలు : భద్రాచలం కొత్తగూడెంలో శనివారం నిర్వహించనున్న తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ అథ్లెటిక్స్ రాష్ట్రస్థాయి పోటీలకు వివిధ విభాగంలో అండర్-8 అండర్-10 అండర్-12 రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు నాగర్ కర్నూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. అండర్-8 విభాగంలో లాంగ్ జంప్ కనిష్క అండర్-10 విభాగంలో 300 మీటర్స్‌లో మోక్ష, అండర్ -10 విభాగంలో 100 మీటర్స్‌లో అభినవ్‌రెడ్డి, అండర్-10 విభాగంలో లాంగ్ జంప్‌లో అమిత్ చౌహన్, అండర్-12 విభాగంలో 600మీటర్స్‌లో తరుణ్ రాష్ట్రస్థాయిలో పాల్గొంటారని కోచ్ రాణా మల్లేష్ తెలిపారు. ధ్యాన్‌చంద్ లక్ష్య అథ్లెటిక్స్ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో వివిధ పాఠశాల నుండి విద్యార్థిని విద్యార్థులు ప్రతిభ చాటుతున్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను కళ్ళు సుధాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, శ్యాంసుందర్, రామచంద్రుడు, రాజేందర్‌రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

డిగ్రీ కళాశాల గెస్ట్ లెక్చరర్ల కార్యవర్గం ఎన్నిక

బిజినేపల్లి : మండలం పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శుక్రవారం అతిథి అధ్యాపకుల కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా గుడేలి రమేష్, ప్రధాన కార్యదర్శిగా అమరావతి మనోజ్ కుమార్ ఎన్నికైనట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు. వీరితో పాటు ట్రెజరర్‌గా ఎం.మహేశ్వర్ జి, ఉపాధ్యక్షులుగా ఎండి.హమీద్ పాష, సలహాదారుగా కట్టా రవికుమార్, సెక్రటరీగా ప్రవళిత, కార్యవర్గ సభ్యులుగా డి.కృష్ణతేజ, యస్.యాదగిరిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శిలు గుడేలి రమేష్, అమరవాది మనోజ్ కుమార్‌లు మాట్లాడారు.

పీఎంఈజీపీతో సొంత వ్యాపారం

బిజినేపల్లి : కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం(పీఎంఈజీపీ) పథకంలో మహాదేవునిపేట గ్రామానికి చెందిన ముగ్గురు రైతులు యస్.యల్లస్వామి, సి.సత్యనారాయణ, ఈ.శివశంకర్‌లకు డెయిరీ ఫాం కోసం ఏపీజీవీబీ బ్యాంకు వారు రూ.20లక్షల రుణం మంజూరు చేశారు. ఈ పథకంలో 15శాతం నుంచి 35శాతం వరకు సబ్సిడీనీ కేంద్ర ప్రభుత్వం లబ్దిదారులకు అందజేస్తారు. అందులో భాగంగా శుక్రవారం ఏపీజీవీబీ బ్యాంకు వారు మొదటి విడత నిధులు విడుదల చేసి నక్క యల్లస్వామికి బర్రెలను గ్రౌండింగ్ చేశారు. కార్యక్రమంలో ఏపీజీవీబీ బ్యాంకు నాగర్‌కర్నూల్ హబ్ మేనేజర్ ఎ.అభిలాష్ రెడ్డి, బిజినెపల్లి మేనేజర్ నాగిరెడ్డి, లబ్దిదారుడు యల్లస్వామి, గ్రామ రైతులు ఏ.రాజేందర్‌రెడ్డి, సి.సత్యనారాయణ, కే.రాజమల్లి, నక్క కురుమూర్తి, గుడ్లనర్వ తిరుపతి, మాజీ సర్పంచి ఎద్దుల కళ్యాణి, రాజేందర్రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఆల్బెండొజోల్ మాత్రలపై అవగాహన

వెల్దండ : రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఈనెల 20 నుండి ప్రత్యేక కార్యక్రమం ద్వారా 1 సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సు గల ప్రతి విద్యార్థులకు ఆల్బెండొజోల్ మాత్రలు అందించేందుకు వైద్య సిబ్బందితోపాటు పాఠశాలల ఉపాధ్యాయులకు అవగాహన ఉండాలని వైద్యాధికారి స్వరూప అన్నారు. శుక్రవారం వెల్దండ రైతు వేదికలో మండలంలోని ఆ గ్రామాల ప్రభుత్వం, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు, అంగన్వాడీ సూపర్ వైజర్స్, ఆశా కార్యకర్తలకు, వైద్య సిబ్బందికి నులిపురుగుల నివారణ మందుల పంపిణీపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈఓ శంకర్ నాయక్, అంగన్వాడీ సూపర్వైజర్స్, ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్, ఆయాలు, వివిధ హాస్టలలో ఉండే ఏఎన్ఎం, వైద్య బృందం, ఆశావర్కర్‌లు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



కందనూలు : యూపీఎస్ లింగసానిపల్లి పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ప్రధానోపాధ్యాయులుగా అంజలి, కలెక్టర్‌గా శ్రీశాంత్, డీఈఓగా విగ్నేష్, ఎంఈఓగా హేమంత్ వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిపల్లి నిరంజన్ మాట్లాడుతూ దాదాపు 35మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ.వెంకట నరసింహారెడ్డి, పి.చలపతిరావు, డి.శ్రీవాణి, అరుణ, శ్రీనివాసులు, గీత వంట మాతలు నాగమ్మ, వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ దండోరా జెండావిష్కరణ

పెద్దకొత్తపల్లి : తెలంగాణ దండోరా పార్టీ ఏర్పడి రెండేండ్లు పూర్తి చేసుకుని మూడో సంవత్సరానికి అడుగు పెడుతున్న శుభ సందర్భంగా మండల కేంద్రంలో తెలంగాణ దండోరా జిల్లా అధ్యక్షుడు బొల్లె విష్ణు తెలంగాణ దండోరా జెండాను శుక్రవారం ఆవిష్కరించారు.

అవుట్ సోర్సింగ్ ఏజన్సీల నమోదుకు దరఖాస్తుల ఆహ్వానం

- కలెక్టర్, ఔట్సోర్సింగ్ కమిటీ చైర్మెన్ పి.ఉదయ్ కుమార్

నవతెలంగాణ-కందనూలు



2024-25 ఆర్థిక సంవత్సరానికి నాగర్‌కర్నూల్ జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలలో పొరుగు సేవలు అందించడా నికి, జాబితాలో నమోదు చేసుకోవటానికి అవుట్ సోర్సింగ్ ఏజన్సీల (కాంట్రాక్ట్ లేబర్ రెగ్యులేషన్, అడాప్షన్ యాక్ట్ 1970) నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్, ఔట్సోర్సింగ్ కమిటీ చైర్మెన్ పి.ఉదయ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో రిజిస్టర్ చేయబడిన అవుట్ సోర్సింగ్ ఏజన్సీలు కూడా మరల దరఖాస్తు చేసుకోవలెననీ తెలిపారు. దరఖాస్తు ఫారములు, నియమ నిబంధనల కొరకు ఫిబ్రవరి10 నుంచి 24 సాయంత్రం 5గంటల వరకు జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం, రూమ్ ఎఫ్25, మొదటి అంతస్తు, జిల్లా కలెక్టర్ కార్యాలయం, నాగర్‌కర్నూల్ నందు సంబంధిత రుసుము చెల్లించి పొందవచ్చునని తెలిపారు. దరఖాస్తు దాఖలు చేయుటకు చివరి తేది 26.02.2024 సాయంత్రం 5.00గంటల వరకు చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాలకు జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి నీ సంప్రదించాలని తెలిపారు.

ఆశ వర్కర్లకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు

నవతెలంగాణ-కందనూలు

ఆశ వర్కర్లకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అడిష నల్ డీఎంహెచ్ఓ రవికుమార్‌కు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో బ్రతుకు బండిని లాగిస్తున్న ఆశా వర్కర్లకు ఇచ్చే తక్కువ వేతనం ప్రతినెల చెల్లించకుండా రెండు నెలల నుండి బడ్జెట్ లేదని సాకుతో అధికారులు కాలం వెలదీస్తున్నారని ఆరోపించారు. గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశలకు ఫిక్స్ వేతనం ఇస్తామని వాగ్దానం చేసి అమలు చేయలేదు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫె స్టోలో పెట్టిన వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అందులో భాగంగా ప్రజా పాలన పేరుతో ఆశ వర్కర్లపై అదనపు పని భారాన్ని మోపుతూ రేషన్ కార్డులు, గ్యాస్ సిలిండర్లు వంటి పథకాలను సర్వే చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం విడ్డూ రంగా ఉందన్నారు. గతంలో ఆశ వర్కర్లు చేసిన పనికి కరో నా కాలంలో 16 నెలల రిస్కలవిన్స్ చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని, ఇప్పుడు కూడా అదనపు పనికి అదనపు డబ్బులు చెల్లిస్తేనే సర్వేనిర్వహిస్తారని లేకుంటే సర్వేను బహిష్కరిస్తామన్నారు. ఇప్పటికైనా పెండింగ్ పారితోషకాలు వెంటనే చెల్లించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.



ఈ నెల 16న కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, కర్షక ప్రజా వ్యతి రేక విధానాల నిరసిస్తూ దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని జయప్ర దం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వి.పర్వతా లు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, ఉపాధ్యక్షు లు డి.ఈశ్వర్, సహాయ కార్యదర్శిలు పొదిల రామయ్య, మ ల్లేష్, జిల్లా కోశాధికారి అశోక్, శివ రాములు, గిరిజన సం ఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్, ఆశ వర్కర్ జిల్లా అధ్య క్షురాలు కళావతి, ప్రధాన కార్యదర్శి చెన్నమ్మ వర్కింగ్ ప్రెసి డెంట్ రజిత, శశికళ, వరలక్ష్మి చంద్రకళ, గౌరమ్మ శివలీల, సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

మహేష్‌కి మహిళా కార్మికులు దేహశుద్ధి

- నిర్భయ చట్టం కింద కఠినంగా శిక్షించాలి : ఏఐటీయూసీ
- మెడికల్ కళాశాల ఎదుట ఆందోళన
- నిందితుడిని పోలీసులకు అప్పగింత

నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ ప్రభుత్వ మెడికల్ కళాశాల పారిశుద్ధ్య కార్మికురాలిపై సూపర్వైజర్ మహేష్ జరిపిన అసభ్యకర అత్యాచారయత్నం సంఘటనపై ప్రభుత్వం మెడికల్ కళాశాల కార్మికులు బగ్గుమన్నారు. శుక్రవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో కామాంధుడు సూపర్వైజర్‌ని కఠినంగా శిక్షించాలని మహిళా కార్మికులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ నాగర్‌కర్నూల్ ప్రభుత్వ మెడికల్ కళాశాల ముందు కార్మికులు బాధితురాలితో కలిసి ఆందోళనకు దిగారు. అక్కడే ఉన్న నిందితుడు సూపర్వైజర్ మహేష్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ చెప్పులతో దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనతో తీవ్రమైన ఉద్రిక్తతో వాతావరణ నెలకొన్నది. ఈ సందర్భంగా తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాల పారిశుద్ధ్య సెక్యూరిటీ నిర్వాహణ చూసే మహేష్ కామంతో మహిళా కార్మికులను తీవ్రంగా వేధిస్తూ లోపర్చుకోవడం పరిపాటిక మారిందని మండి పడ్డారు. గురువారం మహేష్ ప్రభుత్వం మెడికల్ కళాశాలకు సంబంధంలేని జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న తమ సంస్థ కార్యాలయం శుభ్రత చేయాలని డ్యూటీ అయిపోయిన తర్వాత సాయంత్రం 4గంటల సమయంలో మెడికల్ కళాశాలకు చెందిన పారిశుద్ధ్య మహిళా కార్మికురాలిని బలవంతంగా రప్పించారని, అప్పటికే పీకలదాకా తాగిన మద్యం మత్తులో మహేష్ ఉన్నాడని కార్మికురాలు శుభ్రత కోసం గదిలోకి వెళ్లిన తక్షణమే తలుపులు మూసేసి చిలుకు వేసి కార్మికురాలు పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ ఆమె పర్సనల్ శరీర భాగాలను తాకుతూ అత్యాచారయత్నానికి ఒడిగట్టాడని కార్మికురాలు భయంతో తనను విడిచి పెట్టాలని కోరిన సైకోల లైంగిక దాడికి యత్నిచాడని పెనుగులాటలో కార్మికురాలు తప్పించుకొని అరుస్తూ బయటకు పరుగులు తీసిందన్నారు. ఆమె భర్తకు చరవాణి ద్వారా సమాచారం అందించిందని, అప్పటికే కామాంధుడు మహేష్ పారిపోయాడన్నారు. ఇలా వారానికి ఒక మహిళా కార్మికురాలిని శుభ్రత పేరుతో ఇక్కడికి రప్పిస్తానని తెలిపారు. కార్మికుల బాగోగులు భద్రత చూసుకొనే సూపర్వైజర్ పశువులాగా కామంతో ఇలా చేస్తే కార్మికుల జీవితాలు ఏమైతాయని నిలదీశారు. మెడికల్ కళాశాల ప్రదేశం తప్ప ఇతర ప్రాంతాలకు కార్మికులు వెళ్లకూడదని అగ్రిమెంట్‌లో స్పష్టంగా ఉన్న మెడికల్ కళాశాల సీహెచ్ఓ పర్యవేక్షణ ఏమైందని నిలదీశారు. ఇంత పెద్ద ఉదాంతం జరిగిన సాయి సెక్యూరిటీ ఏజెన్సీ నిర్వాహకులు మాత్రం ఏ ఒక్కరూ సంఘటన స్థలానికి రాకపోవడం అనేక అనుమానాలకు దారితీస్తుందన్నారు. ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపి నిందితుడిని కఠినంగా శిక్షించి, మహిళా కార్మికులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఏ.మధుగౌడ్, ఆస్పత్రి కార్మికులు సాయమ్మ, అన్నపూర్ణ, నాగమ్మ, లక్ష్మమ్మ, రేణుక, చెన్నమ్మ రాణి, రామేశ్వరమ్మ, మహాముద, సుగుణ, రేణుక, సుజాత, పద్మ, శివలీల, మాదవి, చెన్నమ్మ, తిరుపతమ్మ, కృష్ణమ్మ లక్ష్మి, చంద్రకళ, వరమ్మ, రేణుక, నితిన్, శివ, పరుశురాం, తదితరులు పాల్గొన్నారు.





జాతీయ నులిపురుగుల నివారణపై అవగాహన

నవతెలంగాణ- కందనూలు

జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో జిల్లాలోనీ అన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఫార్మాసిస్ట్‌లకు పోలియో, జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయు టకు అవగహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇమ్యునైజే షన్ అధికారి డా.రవికుమార్ నాయక్ మాట్లాడుతూ ఈ నెల 12న నిర్వహించాల్సిన జాతీయ నులిపురుగుల దినోత్సవం ఈ నెల 20వ తేదీకి వాయిదా పడిందని, ఆరోజు మిగిలిపోయిన వారికి మాప్‌అప్ డే ఫిబ్రవరి 27న నిర్వహింస్తామన్నారు. ఒక సంత్సరం నుండి రెండేం డ్ల లోపు వయస్సు నిండిన చిన్నారులకు 400ఎంజీ టాబ్లెట్ సగం మాత్ర ను స్పూన్‌తో, నీళ్లతో కలిపి వేయాలని, రెండేండ్ల నిండిన వారి నుండి 19ఏండ్ల వయస్సు విద్యార్థుల వరకు అల్బెండజోల్ 400ఎంజీ మాత్రలను నమిలి మింగెల చూడాలని, జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో పంపిణీ చేస్తారన్నారు.



మార్చి 3న పొలియో చుక్కల కార్యక్రమం నిర్వహిస్తామని ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకొని వంద శాతం లక్ష్యా న్ని సాధించడానికి కృషి చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉన్న వాక్సిన్ నిల్వల రిజిస్టర్‌లు పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా వాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, కోల్డ్ చైన్ మేనేజర్ అన్వర్, ఫార్మసిస్ట్‌లు పాల్గొన్నారు.

మార్చి 9న జాతీయ లోక్ అదాలత్

కందనూలు : రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డీ.రాజేష్‌బాబు మాట్లాడుతూ మార్చి 9న జాతీయ లోక్ అదాలత్ జిల్లా కోర్టు ప్రాంగణంలో, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ ఆయా ప్రాంగణంలో లోక్ అదాలత్ నిర్వహిస్తామన్నారు. కక్షిదారులు వారికి సంబంధించిన భూమిత కాదా కేసులు, భార్యాభర్తల కేసులు, బ్యాంకు కేసులు, రాజీ అయ్యే క్రిమినల్ కేసులు, పిట్టీ కేసులు రాజీ చేసుకోవాలన్నారు. ఇరువు వర్గాల రాజీ పడటం వల్ల సమయాభావం ఖర్చులు ఇరువురి మధ్య సఖ్యతకూడీ సుఖంగా జీవించుకోవచ్చన్నారు. సివిల్ కేసులో కోర్టు ఫీజులు తిరిగి వసూలు ఇవ్వబడును. ఇట్టి సదవకాశాన్ని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

భూసార పరీక్ష కోసం మట్టి నమూనా సేకరణ

తాడూర్ : భూసార పరీక్ష కోసం మట్టి నమూనాలను మండల పరిధిలోని ఇంద్రకల్ గ్రామంలో రైతులకు శుక్రవారం వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థుల ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయ అధికారి సాయి రమేష్ కుమార్ గ్రామ రైతులతో కలిసి భూసార పరీక్ష కోసం మట్టి నమూనాను సేకరణ ఏ విధంగా చేయాలి. అదే విధంగా ఏ సమయంలో చేయాలి. దాని వల్ల కలిగే లాభాలు విద్యార్థుల ద్వారా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు విష్ణువర్ధన్ రెడ్డి, తిరుపతయ్య, శివ సాయి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సింగోటం రామన్న హత్య కేసును సీబీ సీఐడీ దర్యాప్తు చేయాలి

కందనూలు : సింగోటం రామన్న హత్య కేసును సిబి సిఐడి అధికారులతో దర్యాప్తు చేయించి హత్యకు కారణమైన నిజా నిజాలను నిగ్గు తేల్చి హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు కాళ్ళ నిరంజన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్ ఆ సంఘం కార్యాలయంలో వారు మాట్లాడుతూ డిమాండ్ చేశారు. హైదరాబాదు మహా నగరంలో దారుణ హత్యకు గురైన కొల్లాపూర్ నివాసి సింగోటం గ్రామానికి చెందిన సింగోటం రామన్న మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాళ్ళ నిరంజన్, నాగర్‌కర్నూలు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. సింగోటం రామన్న హత్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. అబ్దుల్ కలాం ఫౌండేషన్ పేరుతో బడుగు బలహీన వర్గాలకు పలు సేవా కార్యక్రమాలు చేస్తూ బలహీనవర్గాలకు అండగా నిలిచిన సింగోటం రామన్న మృతి తీరని లోటు అని అన్నారు. భవిష్యత్తులో బలహీన వర్గాలకు అత్యంత సేవ చేసేటటు వంటి వ్యక్తి మరణించడం ముదిరాజ్ కులానికి, బీసీ సామాజిక వర్గానికి తీరని లోటని వారి పేర్కొన్నారు. సీబీ సీఐడీ అధికారుల బృందంతో సమగ్రమైన విచారణ జరిపి హత్యకు కారకులైన దోషులను కఠినంగా శిక్షించాలని ఈ హత్య కేసులో ఎంతటి వారినైనా ఉపేక్షించకుండా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్, జిల్లా కన్వీనర్ రవీందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మూలింటి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్, తిరుప తయ్య రైతు విభాగం అధ్యక్షులు నిరంజన్, యాదవ్ పట్టణ నాయకు లు కొత్త శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన సైన్సు ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు



నవ తెలంగాణ- కందనూలు

సైన్స్‌పై విద్యార్థులకు అవగాహన కలిగేలా ఉపాధ్యాయుల బోధన జరగాలని జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి సూచించారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో 5 రోజులుగా కొనసాగుతున్న భౌతిక, రసాయన శాస్త్ర, జీవశాస్త్ర ఉపాధ్యాయుల 5రోజుల శిక్షణ తరగతులు నేటితో ముగిశాయని ఆయన తెలిపారు. ప్రభుత్వం సైన్స్ డిగ్రీ కళాశాలలో గత 5రోజులుగా టెక్ మహీంద్రా ఆర్థిక సహకారం, హైదరాబాద్ సైన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ తరగతులను సైన్స్ ఉపాధ్యాయులకు అందించామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ పట్ల విద్యార్థులకు మక్కువ కలిగేలా బోధన చేయాల్సిన బాధ్యత సైన్స్ ఉపాధ్యాయులపై ఉందన్నారు. సైన్స్‌లో నైపుణ్యం గల విద్యార్థులను ప్రోత్సహించాలనారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులతో సైన్స్ ప్రాజెక్టులు రూపొందించేందుకు ఉపాధ్యాయులు వర్క్‌షాప్ నిర్వహించిన అంశాలను తరగతి గదుల్లో సద్వినియోగం చేయాలన్నారు. శిక్షణలోని అంశాలను ఆకళింపు చేసుకుని విద్యార్థులతో ఉపయుక్తమైన ప్రాజెక్టులు తయారు చేయించాలన్నారు. 5రోజులుగా 40మంది జీవ శాస్త్రం, 40మంది భౌతిక, రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు పలు రకాల ప్రాజెక్టులను నిర్వహించారని తెలిపారు. హైదరాబాద్ సైన్స్ అకాడమీ వారు, హైదరాబాద్, రంగారెడ్డి, వనపర్తి, గద్వాల్, నాగర్ కర్నూల్, మహబూబ్‌నగర్, సూర్యాపేట యాదాద్రి, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల నిష్ణాతులైన ఉపాధ్యాయులు ట్రైనర్లుగా వ్యవహరించి శిక్షణను కొనసాగించారన్నారు. కార్యక్రమంలో హైదరాబాద్ సైన్స్ అకాడమీ మాస్టర్ ట్రైనర్ డాక్టర్ రేవతి, సత్యానందం, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ నాగరాజ్, ట్రైనర్ శోభారాణి, నల్లమల బయో సైన్స్ ఫోరం అధ్యక్షులు వెంకటయ్య ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్, వివిధ పాఠశాలల సైన్సు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో అర్ధరాత్రి రికార్డులు చోరీ యత్నం..!

- పట్టుకుని పోలీసులకు అప్పగించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-అచ్చంపేట

అర్ధరాత్రి 12గంటల సమయంలో రెవెన్యూ ఉద్యోగి హన్మంత్‌తో కలిసి బొమ్మనపల్లి మాజీ సర్పంచ్ బొద్య నాయక్‌లు రికార్డులు చోరీ చేయడానికి ప్రయత్నించారు. గమనించిన కాంగ్రెస్ నాయకులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. భూములకు సంభందించిన విలువైన రికార్డులలో పేర్లు మార్పులు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. సామాన్య ప్రజలు పనుల కోసం తహసీల్దార్ కార్యాలయానికి వస్తే రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిప్పుకుంటారు. అలాంటిది అర్ధరాత్రి 12గంటల సమయంలో కార్యాలయంలో ఏలా పనులు చేస్తారని ప్రశ్నించారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్ట్ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చింది. అయితే చాలామంది రైతులు భూములు లేకపోయినప్పటికీ నకిలీ రికార్డులు సృష్టించి ప్రభుత్వం నుంచి నష్టపరి హారం తీసుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. రైతుల జాబితా మాయం చేయడా నికి కుట్రలు జరుగుతున్నాయని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఈ విష యంపై పూర్తి విచారణ చేసి బాధ్యులపైన చర్యలు తీసుకుంటామని అచ్చంపేట తహసీల్దార్ తెలిపారు.



చోరీల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

నవతెలంగాణ-వెల్దండ

మండలంలో జరుగుతున్న చోరీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ఎం.రవి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొట్రలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామంలో జరుగుతున్న వరుస దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సమావేశం నిర్వహించారు. గ్రామంలో అనుమానిత వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఇండ్లలో విలువైన వస్తువులు ఉంచి ఇంటికి తాళం వేయరాదన్నారు. చోరీల నియంత్రణకు గ్రామంలో దాదాపు సీసీ కెమెరాలు గ్రామ మాజీ సర్పంచ్ పొనుగోటి వెంకటేశ్వర రావు సహకారంతో ఏర్పాటు చేయనున్నట్లు ఎస్ఐ తెలిపారు. సీసీ కెమెరాలు వల్ల గ్రామంలోకి వచ్చే, వారి వివరాలు మనకు కనిపిస్తాయన్నారు. గ్రామంలో జరిగిన చోరీలపై విచారణ కొనసాగుతుందన్నారు. నెట్‌వర్క్ టవర్ డంప్ మిషన్ ద్వార చోరీ జరిగిన ప్రదేశంలో, గ్రామ చివర ప్రాంతాలలో టవర్ డంప్ సేకరించారు. కార్యక్రమంలోని ఎంపీటీసీ రాములు, కొట్ర గ్రామ సేవా సమితి అధ్యక్షులు పొనుగోటి రవీందర్ రావు, జంగయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ కడారి కృష్ణయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ చెన్నయ్య, కొట్ర యువజన సంఘాలు నాయకులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట-గద్వాల
శనివారం | ఫిబ్రవరి 10, 2024 | www.navatelangana.com

14న అలంపూర్‌కు గవర్నర్ రాక

- జోగులాంబ దేవి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



అలంపూర్ : ఈ నెల 14న అలంపూర్ ఆలయాల దర్శనానికి గవర్నర్ తమిళ సై సౌందర్య రాజన్ రానున్నారు. జోగులాంబ దేవి ఆలయంలో నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు గవర్నర్ తమిళసై సౌందర్య రాజన్ ను ఆహ్వానిస్తూ శుక్రవారం హైద్రాబాద్ లోని రాజ్ భవన్ లో ఆలయ కార్యనిర్వాహణాధికారి పురంధర్ కుమార్, చైర్మన్ చిన్న కృష్ణయ్య ప్రధాన అర్చకులు ఆనంద్ శర్మ, జోగుళాంబ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బండి శ్రీనివాస్ ఆహ్వాన పత్రికను అందజేసి బ్రహ్మోత్సవాలకు రావలసిందిగా కోరారు. అమ్మవారి జ్ఞాపికను, ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ప్రతినిధులు మాట్లాడుతూ ఏడాదిలో ఒక సారి మాత్రమే జోగుళాంబ అమ్మవారి నిజరూప దర్శనం ఉంటుందని వివరించారు.

ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యేలు



ఊట్కూర్ : నారాయణపేట – కొడంగల్ ఎత్తిపోతల పథకం కింద మక్తల్ నియో జవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు ఇచ్చేలా అనుమతులు , సర్వే డిజైన్స్ పనులు చేపట్టేందుకు రూ.2945.50 కోట్ల అంచనా వ్యయంతో పరిపాలన అనుమతులను మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి , నీటి పరుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని హైదరాబాద్‌లోని అసెంబ్లీ ఆవరణలో మక్తల్, నారాయణపేట, మహ బూబ్‌నగర్ నియోజకవర్గాల శాసన సభ్యులు వాకిటి శ్రీహరి, పర్ణికారెడ్డి, యెన్నం శ్రీనివాస్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.



పెండింగ్ వేతనాలు చెల్లించాలి : సీఐటీయూ



నారాయణపేటటౌన్‌లో..



జోగులాంబ గద్వాలలో..

నారాయణపేటటౌన్ : ఆశావర్కర్ల పెండింగ్‌లో ఉన్న రెండు నెలల వేతనాలు వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ. వెంకట్రామరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ధర్నాలో భాగంగా గత రెండు నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఆశావర్కర్ల పారితోషికాలు విడుదల చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల ఎదుట ధర్నాలో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో మున్సిపల్ పార్క్ దగ్గర మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ.వెంకట్రామరెడ్డి, జిల్లా కార్యదర్శి బాల్ రామ్ హాజరై ప్రసంగించారు. నిత్యావసర వస్తువులు ఆకాశాన్ని అంటుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇచ్చే అరకొర వేతనం కూడా రెండు నెలల పాటు పెండింగ్లో ఉంచడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అప్పుల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తారీకున వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాలను మాత్రం రెండు నెలపాటు పస్తులతో పని చేయించు కుంటుందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆశావర్కర్ల పారితోషకం వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈధర్నాలో ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి అధ్యక్షత వహిం చారు. యూనియన్ జిల్లా కార్యదర్శి గౌరమ్మ విజయలక్ష్మి, అంజమ్మ, రాధిక ,సోనీ ,లక్ష్మమ్మ తదితరులు మాట్లాడారు. అనంతరం కలెక్టర్ ఆదేశాలతో ధర్నా శిబిరానికి వచ్చిన తహసీల్దార్ రానా ప్రతాప్ సింగ్ కు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ధర్నా లో 13 పీహెచ్‌సీలకు సంబంధించి 750మంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

జోగులాంబ గద్వాల : ఆశావర్కర్ల పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, ఏఓ భద్రప్పకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆశావర్కర్లు ఎన్ని పోరాటాల ఉద్యమాలు చేసిన సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించేదని అన్నారు.విధిలేని పరి స్థితిలో కొన్ని సమస్యలు పరిష్కరించిందని, కానీ కొత్త ప్రభుత్వం రెండు నెలల జీతాలు ఇవ్వకుండా నిర్లక్ష్య ంగా వ్యవహరిస్తుందని, గతంలో పీఆర్సీకి సంబం ధించి ఆరు నెలల పెండింగ్ ఏరియర్స్ తో పాటు ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రెండు నెలల పెండింగ్ జీతాలతో పాటు ఆరునెలల ఏరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే ఆశాలకు ఉద్యోగ భద్రత కల్పించి, ఫిక్స్ వేతనం రూ.18 వేలు చెల్లించాలని, పీఎఫ్ , ఈఎస్ఐ సౌకర్యాలతో పాటు ప్రమాద బీమా , ఆరోగ్య బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే డ్రస్ అలవెన్స్ , మెడికల్ కిట్స్ తోపాటు అధికారుల వేధింపులాపాలన్నారు. పారితోషకం లేని పనులను ఇవ్వకుండా పని భారం తగ్గించాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూ నియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మ , సునీత , జిల్లా నాయకులు చెన్నమ్మ, లత, విజయమ్మ , నాగేశ్వరమ్మ , సరస్వతి, సుజాత, మాధవి , కాంతమ్మ, సరస్వతి, జయ మ్మ, పాగుంటమ్మ , చిట్టెమ్మ, అనసూయ, హసీనా తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెకు సంపూర్ణ మద్దతు

- ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ గద్వాల బ్రాంచ్ కార్యదర్శి రంగారావు



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ సంపూర్ణ మద్దతు ఉంటుందని తమ శాఖ ఉద్యోగులు ఈ సమ్మెలో పాల్గొంటారని, అన్ని రంగాలలో ఉన్న ప్రభుత్వ రంగ ఉద్యో గులు సమ్మెలో భాగస్వామ్యం కావాలని ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ గద్వాల బ్రాంచ్ కార్యదర్శి రంగారావు పిలుపునిచ్చారు. శుక్రవారం సమ్మెకు మద్దతుగా స్థానిక ఎల్ఐసీ ఆఫీసులో పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభు త్వం పెద్ద ఎత్తున ప్రభుత్వ రంగ సంస్థలలో పెట్టుబడుల ఉప సంహరణ చేస్తున్నదని, దీంతో ప్రైవేట్ సంస్థల ఆధిపత్యం పెరిగి ప్రభుత్వ ప్రాధాన్యం తగ్గి ప్రైవేటీకరణ విధానాలను వేగవంతమవుతాయని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లోకి ఎఫ్‌డీఐలను ఆహ్వానించి దేశ ఆర్థిక వ్యవస్థను ప్రమా దంలోకి నెట్టివేసిందని అన్నారు. దేశవ్యా ప్తంగా లక్షల కోట్ల వ్యాపారం, ఆస్తులు కలిగి ఉన్న ఎల్ఐసీ లోకి విదేశీ ప్రత్యక్ష పెట్టబడులను ఆహ్వానించి ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో డిజిన్వెస్ట్మెంట్ పెరిగితే నూతన ప్రభుత్వ పరిశ్రమలు ఏర్పాటు కావని, దీంతో యువతకు ఉద్యోగ అవకాశాలు దొరకవని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో డిజిన్వెస్ట్మెంట్ వ్యతిరేకంగా జరిగే ఈ సమ్మెలో ఉద్యోగులందరూ పాల్గొ నాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వెం కట్ , కిషోర్ , రంగయ్య , రాజేంద్రప్రసాద్ , వంశీధర్ రెడ్డి, శివకుమార్ , రాఘవేంద్ర , పద్మావతిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

- జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరిత
- గురుకుల బాలుర పాఠశాల కళాశాల ఆకస్మిక తనిఖీ



ధరూర్ : విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరిత సూచించారు. శుక్రవారం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరిత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గంలోని ధరూర్ మండలం,మార్లబీడు గ్రామంలో కొనసాగుతున్న కేటీదొడ్డి మండల గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు తమకు హాస్టల్‌లో మెనూ ప్రకారం పౌష్టికాహారంతో కూడిన భోజనం అందించడంలేదని బుధవారం గురుకుల పాఠశాల విద్యార్థులు ఈ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేందుకు రోడ్డెక్కారని, దీంతో పాఠశాలలో నెలకొన్న సమస్యలను తెలుసుకునేందుకు పాఠ శాలను సందర్శించినట్లు తెలిపారు. ప్రతిరోజూ నాణ్యత లేని భో జనం అందిస్తున్నారని, దీంతో సక్రమంగా భోజనం చేయకుండా ఆకలితో పస్తులుండాల్సి వస్తుందని, ఈ విషయం పాఠశాల ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని, నెలనెలా అందించాల్సిన మెస్ చార్జీలు కూడా సక్రమంగా అందించకపోవడంతో తమను చూసేందుకు వచ్చిన తమ తల్లిదండ్రులతోనే సబ్బులు, ఇతరత్రా వస్తువులు తెప్పించుకోవాల్సి వస్తుందని విద్యార్థులు వివరించారు. తమకు నెలనెలా ప్రభుత్వం అందజేసే కాస్మోటిక్ చార్జీలు ఇవ్వకుండా ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా లేట్ ఫీజు అంటూ విద్యార్థుల నుంచి ఫైన్‌ల రూపంలో దాదాపు 200ల వరకు వసూలు చేస్తున్నారని వాపోయారు. ముఖ్యంగా త్వరలో పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్న క్రమంలో తమకు సరైన భోజనం లేకపోతే ఖాళీ కడుపులతో ఎలా చదివేదని, ఒక్కోసారి ఖాళీ కడుపుతో ఉంటూ చదువుపై ఆసక్తి చూపలేకపోతున్నామని తెలిపారు. అందుకే ఈ విషయాలను ఎలాగైనా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడానికే తాము రోడ్డెక్కి నిరసన తెలపాల్సి వచ్చిందని విద్యార్థులు పేర్కొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలన



ఉండవల్లి : ప్రజా పాలనలో అందించిన దరఖాస్తులను మండల స్థాయి అధికారులు ఇంటింటి కీ వెళ్లి పరిశీలించనున్నారు. ఉచిత విద్యుత్, గృహజ్యోతి పథకం ద్వారా సిలిండర్ కోసం ఉన్నతా ధికారుల ఆదేశాల మేరకు.. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు కార్యక్రమం చేపడుతున్నట్లు మండలాభివృద్ధి అధికారి రమణారావు పేర్కొన్నారు. శుక్రవారం మానవపాడు మండ లంలోని చంద్రశేఖ ర్గామంలో అధికారులు ప్రజాపాలనకు వచ్చిన దరఖాస్తుల ద్వారా గృహజ్యోతి కింద ఉచిత విద్యుత్ కోసం ఆధార్ కార్డు , రేషన్ కార్డు , కరెంట్ బిల్లు వంటివి నమోదు చేస్తున్నారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, స్థానికులు పాల్గొన్నారు.

రేపు గురుకుల ప్రవేశ పరీక్ష

- ప్రిన్సిపాల్ రాజారాం



ధన్వాడ : ఈ నెల 11న(ఆదివారం) గురుకుల ఉమ్మడి (5వ తరగతిలో చేరేందుకు) ప్రవేశ పరీక్ష ఉంటుందని నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం కొండాపూర్ గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.రాజారాం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రవేశ పరీక్ష ఉంటుందని, దరఖాస్తు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అభ్యర్థులు గురుకుల వెబ్ సైట్ నుంచి తమ హాల్ టికెట్‌ను డౌన్ లోడ్ చేసుకోవాలని పేర్కొన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. కొండాపూర్ గురుకుల పాఠశాలలో 456 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. పరీక్ష నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేశామని తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ముశ్రీఫా విద్యార్థి ఎంపిక



కోస్గి : జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకల సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన సైన్స్ పోటీలలో తమ పాఠశాలకు చెందిన విద్యార్థి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కోస్గి మండల జిల్లా పరిషత్ ముశ్రీఫా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ అన్నారు. తెలంగాణ శాస్త్ర సాంకేతిక మండలి పర్యావరణ పరిరక్షణ , శిక్షణ, పరిశోధన సంస్థ సహకారంతో నారాయణపేట లోని ఆదర్శ బీఈడీ కళాశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి చిత్రలేఖన, కవితా రచన, పాటలు, ఉపన్యాస పోటీలు జరిగాయి. వాన నీటి సంరక్షణను వివరిస్తూ పాఠశాల చెందిన 9వ తరగతి విద్యార్థిని స్వప్న పాడిన పాట రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘనీ స్వప్నను అభినందిస్తూ ప్రశంసా పత్రం మెమెంటో అందించారు. రాష్ట్ర స్థాయి పోటీలలో రాణించి జిల్లాకు పేరు తేవాలని ఆకాంక్షించారు. గైడ్ టీచర్ మల్లేశంను అభినందిస్తూ ప్రశంసా పత్రం మెమెంటో అందజేస్తూ మరింత శిక్షణ అందించాలని సూచించారు. ఈ నెల 28న హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమంలో స్వప్న తన పాట ప్రదర్శించ నున్నదని అన్నారు. స్వప్న రాష్ట్ర స్థాయి కి ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

సీఎం, మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం



ఊట్కూర్ : జీవో 69 ద్వారా నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం అమలుకు నిధులు విడుదల చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి చిత్రపటాలకు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పాలభిషేకం చేశారు. 69 జీవో అమలుపట్ల కాంగ్రెస్ నాయకులు, రైతులు హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ ఎంపీపీ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఊట్కూర్ టౌన్ అధ్యక్షులు లింగం , పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఎల్కోటి నారాయణరెడ్డి , ఉంది పులి, మామిడి గ్రామ మాజీ సర్పంచ్ చిన్న సూరయ్య గౌడ్, ఓ బ్లా పూర్ ఉపసర్పంచ్ వెంకటేష్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు రవికుమార్, మోహన్‌రెడ్డి, జలాల్, కుర్షిత్ సాహబ్, మల్లెపల్లి అశోక్, ఆంజనేయులు, నాగేష్ గౌడ్, అర్పుత్ అజీమ్ , బషీర్ సాబ్ , కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా బాలికల పాఠశాలను తనిఖీ చేసిన తహసీల్దార్



క్రిష్ణా : మండలంలోని హిందూపూర్ గ్రామ శివారులోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యానిలయని శుక్రవారం తహసీల్దార్ దయాకర్‌రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యాని లయంలోని రికార్డులను పరిశీలించారు. అనంతరం విద్యార్థినుల విద్యాభ్యాసాలపై అడిగి తెలుసుకున్నారు. విద్యారినులకు అందించే వంట పదార్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లా డుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, నాణ్యమైన విద్యతో పాటు ఆటల పోటీలను నేర్పించాలని, ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యానిలయ ఎస్ఓ శాలిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో ప్రత్యేక పూజలు

గట్టు : మండలంలోని మాచర్ల గ్రామంలో లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలోని అమావాస్య సందర్భంగా శుక్రవారం పీజీ పుష్పవతి ఉమా పతిల కుమారుడు తిరుమలేష్ ఆధ్వర్యంలో ఆలయంలోని ప్రత్యేక పూజలు, స్వామివారికి అభిషేకం నిర్వహించారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నేటి నుంచి జోగులాంబ దేవి.. వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం



అలంపూర్ : అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన ఐదవ శక్తిపీఠం జోగులాంబదేవి వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభంకానున్నాయి. బ్రహ్మోత్సవాల నిర్వహణకు అవసరమయ్యే ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి పురేందర కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 14 వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు విచ్చేయు యాత్రికులకు అవసరమయ్యే ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం 8గంటలకు బాలబ్రహ్మేశ్వర స్వామి వారి ఆనతి స్వీకరణ, యాగశాల ప్రవేశం, గణపతి పూజ, పుణ్యాహావచనం, ఋత్విక్ వరునము, మహా కలశ స్థాపన తదితర కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. అనంతరం సాయంత్రం 6గంటలకు ధ్వజా రోహణం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యాత్రికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

పనుల పరిశీలన



ఉండవల్లి : గ్రామపంచాయతీ పనుల బాధ్యతలు స్పెషల్ అధికారులు పర్యవేక్షణ చేశారు. మండలంలోని బసాపురం గ్రామంలో జరుగుతున్న పనులను తహసీల్దార్ ,స్పెషల్ అధికారి వెంకట్రావు పర్యవేక్షించారు. అంగన్వాడీ సెంటర్‌ను సందర్శించి అక్కడ పిల్లలకు పెడుతున్న భోజనాన్ని అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు పౌష్టికాహారం అందేటట్లు చూడాలని అంగన్వాడీ టీచర్‌కు సూచి ంచారు. గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న పనులను పంచాయతీ కార్యదర్శి ద్వారా అడిగి తెలు సుకున్నారు. పరిశుభ్రత నీటి సమస్య పొడితడి చెత్త వేరుపరచడం వంటి వాటిపై దృష్టి కేంద్రీకరించాలని తెలిపారు. పనుల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో ఉపాధి పనులు ప్రారంభించాలని, కూలీల సంఖ్య పెంచి ప్రతి ఇంటికి జాబ్‌కార్డు ఉండేటట్టు చూడాలని ఆదేశించారు. గ్రామాల్లో నిత్యావసర వస్తువులు, రేషన్ సరుకులపై అడిగి తెలుసుకున్నారు. ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీచర్లు , స్థానిక అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జీ ఎంపీడీవోగా పద్మావతమ్మ..

ఉండవల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జీ మండల అభివృద్ధి అధికారిగా పద్మావతమ్మను నియమించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు.. ఇక్కడున్న ఇన్‌చార్జి ఎంపీడీవో అవసరాల నిమిత్తం 15 రోజులు పై వెళ్లడంతో ఆ బాధ్యతలను పద్మావతమ్మకు అప్పగించినట్లు తెలిపారు. గ్రామాల్లో పరిశుభ్రత, డ్రైనేజీలు, నీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చూడాలని ఆదేశించారు.

ఎస్సైకి సన్మానం

ఉండవల్లి : మండలానికి కొత్తగా వచ్చిన ఎస్ఐ శ్రీనివాస్ నాయక్‌ను బీఆర్ఎస్ నాయకులు పూల మాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. శుక్రవారం మం డలంలో బాధ్యత చేపట్టిన ఎస్సైని అభినందించారు. శాంతిభద్రల పర్యవేక్షణలో పోలీస్ అధికారులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చల్ల అభిమానులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట
శనివారం | ఫిబ్రవరి 10, 2024 | www.navatelangana.com

మాజీ సర్పంచ్ కు సన్మానం

నవ తెలంగాణ- పెబ్బేరు



పెబ్బేరు మండల పరిధిలోని కొత్త సూగూరు గ్రామంలో గ్రామ మొదటి సర్పంచ్ జూదం వెంకటేష్ పదవికాలంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం.,డ్రైనేజీలు.,విద్యుత్ స్తంభాలు., రోడ్స్.,నీటి సమస్య పరిష్కారం మొదలైన ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేస్తూ గ్రామంలో అందరిని చైతన్యం చేస్తూ...ఎల్లప్పుడూ ప్రజలకు అందు బాటులో ఉండాలని,కోరుకుంటూ గ్రామ మొదటి సర్పంచ్ జూదం వెంకటేష్ ని సన్మానించడం జరిగింది.

ఆలయానికి బస్సు సౌకర్యం కల్పించాలి..

నవతెలంగాణ-ఊరుకొండ



ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయానికి వచ్చిన ఆర్టీసీ రీజినల్ మేనేజర్ శ్రీదేవి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం ఆలయానికి వచ్చిన ఆర్టీసీ ప్రాంతీయ అధి కారిని శ్రీదేవిని, డిపో మేనేజర్ సుభాషినిలను దేవా లయ ఉత్సవ కమిటీ సభ్యులు, శివ స్వాములు, భక్తులు ప్రతి శనివారం ఆంజనేయస్వామి ఆలయానికి ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన రీజినల్ మేనేజర్ శ్రీదేవి అధికారులను పరిశీలించమని ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగ సంఘం నాయకులు సుందర్, ఆర్టీసీ సిబ్బంది, దేవాలయ సిబ్బంది, అర్చకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేయండి ప్రాణదాతలుగా నిలవండి



నవతెలంగాణ- ఆత్మకూరు

వనపర్తి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి రక్త నిధి కేంద్రంలో శుక్రవారం వనపర్తి పట్టణానికి చెందిన యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బ్లడ్ బ్యాంక్ లో రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాజ్ కుమార్, ప్రభాకర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా వైస్ చైర్మన్ సయ్యద్ కలామ్ పాష, సభ్యులు గోనూరు యాదగిరి, జిల్లా కోఆర్డినేటర్ ఆర్ రాజేందర్ కుమార్ లు రక్తదాతను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా వైస్ చైర్మన్ సయ్యద్ కలాం పాషా మాట్లాడుతూ రక్త నిధి కేంద్రంలో రక్త నిలువలు ఆశాజనకంగా లేని కారణంగా రక్తహీనతతో బాధపడుతున్న బాధితులకు అత్యంత దయనీయ పరిస్థితి నెలకొన్నందున విపత్తు వచ్చేదాకా ఆగకుండా పద్దెనిమిది సంవత్సరాలు దాటిన యువతీ యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయుటకు ముందుకు రావాలని ఏదో ఒక ప్రమాదం జరిగే వరకు ఆగకుండా అవసరమైనపుడు రక్తదానం చేయుటకు ముందుండాలని అన్నారు ప్రమాదాలు ఎలా సంభవిస్తాయో ఎవరికి తెలియదు ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రమాదానికి గురైన బాధితులకు అత్యవసర పరిస్థితుల్లో సరైన రక్త నిలువలు లేకపోతే పరిస్థితులు ఎలా ఉంటాయో అర్థం చేసుకోవచ్చు అలాంటి పరిస్థితులు రాకుండా రక్త నిధి కేంద్రాలలో ఇప్పుడే రక్తదానం చేసి రక్త నిల్వలు సమకూర్చుకుందాం జిల్లాలోని యువతి యువకులు 18 సంవత్సరాలు పైబడి 60 సంవత్సరాల వరకు 45 కేజీల బరువుండి ఆరోగ్యవంతులు సంవత్సరానికి నాలుగు సార్లు రక్తదానం చేయవచ్చని రక్తదానం చేయడం వలన ఆరోగ్యవంతులుగా ఉంటారని వనపర్తి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకులో మీరు ఎప్పుడైనా రక్తదానం చేయవచ్చని రక్తదానం చేయుటకు రక్తదాన శిబిరాలు నిర్వహించేందుకు 93 92 628256 లేదా 91 605 341 23 సెల్ ఫోన్ నెంబర్కు సంప్రదించవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో రక్త నిధి సిబ్బంది లక్ష్మీపతి, రమేష్, తిరుపతయ్య, కార్తీక్ ,లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ – మదనాపురం

భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు డిమాండ్ చేశారు. కొత్తకోట పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి మాట్లాడారు.ఈ సందర్భంగా భావన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ మాట్లాడుతూ...కేంద్రం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, భవన నిర్మాణంలో వాడే ఇసుక, ఇటుక, సిమెంటు, స్టీలు, పెయింట్ తదితర ముడి సరుకుల ధరలను నియంత్రించాలని ఆయన కోరారు.1998 చట్టం ప్రకారం సెస్సు నిధులను సమర్థవంతంగా వసూలు చేయాలన్నారు. కొత్త సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని సూచించారు. అసెంబ్లీలో ప్రకటించిన లక్ష మోటార్ సైకిల్ లను కార్మికులకు వెంటనే ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న నష్టపరిహారాలకు తక్షణమే నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి వెల్లడించారు. ప్రమాద మరణానికి పది లక్షలతో పాటు సహజ మరణానికి ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర చట్టంలో ఉన్న పెన్షన్ స్కాలర్షిప్ గృహవసతి అడ్డాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం సీనియర్ నాయకులు తెలంగాణ శ్రీను,జనార్ధన్, అస్కని శ్రీను, వెంకటయ్య, మండల అధ్యక్షులు వెంకటయ్య కొత్తకోట టౌన్ అధ్యక్షులు దుప్పటి శ్రీను ,కార్యదర్శి కురుమూర్తి, నాయకులు అమ్మపల్లి చిన్న రాములు, ఆంజనేయులు, రవి, నరసింహ, గొల్ల రాములు, వెంకటన్న, కురుమన్న, రవి, రాములు తదితరులు పాల్గొన్నారు.

వాహన ర్యాలీ జయప్రదం చేయండి

ఆత్మకూర్ : అమరచింత మండల కేంద్రం లో శనివారం జరిగే వాహన ర్యాలీని జయప్రదం చేయాలని సీఐటీయూ, ఏఐఏడబ్ల్యూయూ, ఏఐకేఎస్ సంఘాలు పిలుపు నిచ్చాయి. అమరచింత మండలం లోని చంద్రగట్టు, చంద్రప్ప తాండ గ్రామలలో ఈనెల 16న కార్మిక, కర్షక, అసంఘటిత కార్మికుల గ్రామీణ సమ్మెను జయప్రదం చేయాలని శుక్రవారం ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అజయ్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారం లోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మార్చుటకు పునుకున్నదని దేశ వ్యాప్తంగా రైతులు ఢిల్లీలో ఏడాది కాలంగా ఆందోళనలు చేస్తే, దిగి వచ్చిన కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా హామీలు ఇచ్చి, ఇప్పటి వరకు అమలు చేయడం లేదన్నారు.కొలతల పద్ధతిని రద్దు చేసి పని చేసిన కార్మికులకు రెగ్యులర్గా కూలీ డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రవినాయక్, బాలు నాయక్, రాములు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు బుద్ధి చెప్పినా బీఆర్ఎస్ తీరు మారలే..

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు తెల్గమల్ల జగన్



నవతెలంగాణ-ఆమనగల్

గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పినా బీఆర్ఎస్ తీరు మారలేదని కాంగ్రెస్ మండల అధ్యక్షులు తెల్గమల్ల జగన్ అన్నారు. గురువారం ఆమనగల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా పాలనను చూసి బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక పోతున్నారని అన్నారు. ప్రాజెక్టుల ముసుగులో లక్షల కోట్ల రూపాయలు దుర్వినియోగం చేసి రాష్ట్రాన్ని దోచుకొని దివాలా తీయించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్కే దక్కుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ప్రజా పాలనను చూసి బీఆర్ఎస్ నాయకులు మతి భ్రమించి పూటకో తీరుగా మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులకు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కృష్ణ నాయక్, నాయకులు వస్పుల శ్రీశైలం, అబ్దుల్ ఖాదర్, అలీం రహీం కరీం వస్పుల శ్రీకాంత్ నాజర్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.



జీవో విడుదలపై కాంగ్రెస్ సంబరాలు

నవతెలంగాణ- ఆత్మకూరు

నియోజకవర్గ కేంద్రంలో మక్తల్ పట్టణంలో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు విడుదల చేసినటువంటి జీవో నెంబర్ 14 అంటే గతంలో 69 జీవోను అమలు చేస్తూ 2495 కోట్ల రూపాయల బడ్జెట్ కూడా విడుదల చేశారు. దీనికి ముఖ్యమంత్రి , ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ వాకిటి శ్రీహరి గారి పిలుపుమేరకు మక్తల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తానందు , ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం, బాణసంచా కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. ఇప్పటికైనా ఈ ప్రాంతపు బిడ్డ కొడంగల్ ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయినందుకు ముఖ్యమంత్రి అయిన 60 రోజుల వ్యవధిలోనే నారాయణపేట,కొడంగల్,వికారాబాద్,తాండూర్,మక్తల్ సంబంధించిన ప్రాంతాలు సస్యశ్యామలం కావడానికి జీవో విడుదల చేసినందుకు మక్తల్ మండలం ఉట్కూరు మండలం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కిసాన్ సెల్ నాయకులు, రైతులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు బి. నర్సింలు, బి .గణేష్ కుమార్, కట్ట సురేష్ కుమార్ గుప్తా ,ఏ .రవికుమార్, కట్ట వెంకటేష్, బోయ వెంకటేష్ సాయి ఫైనాన్స్ శీను, మందుల నరేందర్, కావలి తాయప్ప , చెన్నయ్య సాగర్ , శరణప్ప, శ్రీనివాస్ రెడ్డి వివేక్ వర్ధన్ రెడ్డి , టీవీ 9 వెంకటేష్, జి.రవికుమార్ ,కల్లూరి గోవర్ధన్ , మహమ్మద్ నూరుద్దీన్ , ఫయాజ్ అబ్దుల్ రెహమాన్, శోకత్ ఓబులేష్, లక్ష్మణ్, బోయ నరసింహ, పెద్దింటి మల్లేష్, బహదూర్, సిర్వాల్, రాములు, లక్ష్మణ్, రవి, రాహుల్, సుదర్శన్, మక్తల్ టౌన్, మక్తల్ మండలం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు పాల్గొన్నారు.

32వ జాతీయ నాస్తిక మేళాకు తరలిన నాస్తికులు



నవతెలంగాణ- ఆత్మకూరు

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లాలో ఈనెల 10 ,11వ తేదీల్లో జరిగే 32వ జాతీయ నాస్తిక మేళా కు అమరచింత మండలం నుండి నాస్తికులు శుక్రవారం భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నాస్తిక సమాజం వనపర్తి జిల్లా కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ సమాజంలో దేవుడనే భావనతో ప్రజలు మూఢనమ్మకాలతో మగ్గిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేవుడి పేరుతో దయ్యాల పేరుతో ప్రజల్ని అమాయకుల్ని చేసి దోపిడీదారులు పెత్తందారులు ఈ దేశాన్ని దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ప్రజలని మూఢనమ్మకాల్లో కి నెట్టి వారు రాజ్యాన్ని ఏలుతున్నారని మండిపడ్డారు. సైన్సు ఇంత అభివృద్ధి చెందినా మేధావులు అని చెప్పుకుంటున్న కొంతమంది ఈ భావజాలాన్ని ప్రజల్లోకి చొ ప్పిస్తున్నారని ఆరోపించారు. ప్రజల్లో మూఢనమ్మకాలు తొలగినప్పుడే ప్రజలు చైతన్యవంతులవుతారని తమ నాస్తిక సమాజం ప్రగాఢంగా నమ్ముతుందన్నారు. అందుకే నాస్తిక సమాజం ఏర్పడిందన్నారు. నాస్తిక మేళాకు కుటుంబాల తో సహా తరలి వెళ్తున్నామని అన్నారు. రెండు రోజులపాటు గుంటూరు జిల్లా మంగళగిరి మండలం నిడమర్రు గ్రామంలోని చార్వాక ఆశ్రమంలో జరిగే ఈ మేళాలో ప్రొఫెసర్లు మేధావుల ప్రసంగాలు ఉంటాయని అన్నారు. మూఢనమ్మకాలపై ఇంద్రజాల ప్రదర్శనలు ఉంటాయన్నారు. గుంటూరుకు తరలిన వారిలో యాకోబు, రాబర్ట్ ,కుతుబ్ ,తో పాటు పలువురు ఉన్నారు.

పల్లకి సేవలో పబ్బతి ఆంజనేయుడు

నవతెలంగాణ – ఊరుకొండ

నాగర్‌కర్నూల్ జిల్లా ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండపేట శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉత్సవమూర్తులకు పంచామృతాభిషేకం, అష్టోత్తర పూజలు నిర్వహించారు. స్వామి వారికి పల్లకి సేవ భజనలు, కీర్తనలు నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుండి కాక సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ బక్కరాద, ఆలయ ఈఓ సత్య చంద్రారెడ్డి, దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యుల్లు రమేష్ నాయక్, గోపాల్, నర్సిరెడ్డి, ఆలయ సిబ్బంది, అర్చకులు, శివ స్వాములు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల్లో పాలమూరు మోది ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-ఊరుకొండ

మండల పరిధిలోని ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం పాలమూరు మోదీ, బీజేపీ రాష్ట్ర కోశాధికారి బండారి శాంతకుమార్ ఓబీసీ జిల్లా అధ్యక్షులు, నర్సంపల్లి మాజీ సర్పంచ్ వాగుల్దాస్ నిరంజన్ గౌడ్, మండల నాయకులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు నర్సిరెడ్డి, మండల బీజేపీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు, పరశురాములు, రాజేందర్ గౌడ్, అరవింద్ గౌడ్, వెంకటేష్, రాఘవేందర్, డాన్ శివ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

కుమ్మర శాలివాహన సంఘం ఎన్నిక..



నవ తెలంగాణ-వెల్దండ

వెల్దండ మండల నూతన కుమ్మర శాలివాహన సంఘం నూతన కమిటీనీ శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గంగాపురం భీమయ్య, ఉపాధ్యక్షులు మసిగిండ్ల దశరథం, ప్రధాన కార్యదర్శిగా గంగాపురం కృష్ణయ్యలను ఎన్నుకున్నారు. నూతన కమిటీని శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజన్ ప్రధాన కార్యదర్శి గంగాపురం పాండు, మండలం మాజీ అధ్యక్షులు ఎం.వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

యూత్ కమిటీలు పార్టీకి పట్టుగొమ్మలు

- ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి
- యూత్ కాంగ్రెస్ మంచాల మండల కమిటీ నియామకం
- అధ్యక్ష, కార్యదర్శులుగా ఏ.సురేష్, డి.రమాకృష్ణ ఎన్నిక



నవతెలంగాణ-మంచాల

యూత్ కమిటీలు కాంగ్రెస్ పార్టీకి పట్టు గొమ్మలని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని మరింత అభివృద్ధి చేసేందుకు యూత్ కమిటీలు కీలకపాత్ర పోషించాలని కోరారు. యూత్ కాంగ్రెస్ మంచాల మండల కమిటీని గురువారం ఎన్నుకున్నారు. ఈ కమిటీ మండలాధ్యక్షులుగా ఏర్పుల సురేష్, ప్రధాన కార్యదర్శిగా దేవర కొండ రామకృష్ణలను ఎన్నుకుని, నియామక పత్రాలు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అందజేశారు. ఈ కమిటీలో యూత్ కాంగ్రెస్ మంచాల మండల ఉపాధ్యక్షులుగా రావుల నాగరాజు, మంథని శివ కుమార్, మిద్దె నవీన్ గౌడ్‌లు, కార్యదర్శులుగా ఏర్పుల శ్రీకాంత్, కుకుడాల నరేందర్ రెడ్డిలను ఎన్ను కున్నారు. చీదేడ్ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పందుగుల గణేష్‌గౌడ్‌లను ఎన్నుకుని, నియామక పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనరెడ్డి, పీసీసీ జనరల్ సెక్రెటరీ చిలుక మధు సూదన్‌రెడ్డి, కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, భైరిక రమాకాంత్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు రవి కాంత్ గౌడ్, బాల శివుడు తదితరులు పాల్గొన్నారు.



శాంతి భద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలి



- కల్వకుర్తి సీఐ నాగార్జున

నవతెలంగాణ-ఊరుకొండ

పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని కల్వకుర్తి సీఐ నాగార్జున అన్నారు. శుక్రవారం ఊరుకొండ పోలీస్ స్టేషన్‌ను సీఐ ఆకస్మికంగా పరిశీ లించి మాట్లాడారు. పోలీస్ సిబ్బంది పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజ లతో మమేకమై వారి సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. అనంతరం ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సీఐ నాగార్జున స్వామి వారికి ఎస్ఐతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, దేవాలయం ప్రాంగణాన్ని, పరిసరాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఊరుకొండ ఎస్ఐ వీరబాబు, ఏఎస్ఐ ఇస్మాయిల్, భగవంతు రెడ్డి, పద్మ, వెంకటమ్మ, ప్రశాంత్, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

నేటి నుండి శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయ బ్రహ్మోత్సవాలు

నవ తెలంగాణ- కందనూలు

తెలంగాణలో రెండో బాసరగా ఇలవేల్పు అయిన శ్రీ జ్ఞానసరస్వతి మాత నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్ర సమీపంలోని కొల్లాపూర్ చౌరస్తా దగ్గర గల సరస్వతి నగర్‌లో వెలసిన శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయ 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం నుండి బుధవారం వరకు ప్రత్యేకంగా మాఘ మాసంలో ఐదు రోజుల పాటు వసంత పంచమి వేడుకలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు దేవాలయ చైర్మన్ ఆకారపు విశ్వనాథం, కార్యదర్శి ఏలిమె ఈశ్వరయ్యలు తెలిపారు. ఈ వసంత పంచమి వేడుకల్లో భాగంగా ప్రతిరోజు నిత్య పూజలతో పాటు ప్రత్యేక పూజలు వేద పండితులు, వేద బ్రాహ్మణ అర్చక బృందం వారిచే శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బుధవారం వసంత పంచమి సందర్భంగా దేవాలయంలో చిన్నారులకు సామూహికంగా అక్షరాభ్యాసాలు, ప్రత్యేక అక్షరాభ్యాసాలు, అన్నప్రాస కార్యక్రమాలు విడివిడిగా శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు మధ్యాహ్న సమయంలో భక్తులకు నిత్యాన్న ప్రసాదం ఉచితంగా అందుబాటులో ఉందన్నారు. వివరాలకు 6301083182, 9848320723 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

నేటి నుంచి శ్రీ చౌడేశ్వరి దేవి జాతర ఉత్సవాలు

- ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ పెబ్బేరు

భక్తుల కోరిన కోరికలు తీర్చే శ్రీ చౌడేశ్వరి దేవి జాతర ఉత్సవాలు శుక్రవారం నుండి ప్రారంభం కానున్నాయి. పెబ్బేరు పురపాలక ప్రజలు ఎంతో వైభవంగా భక్తిశ్రద్ధలతో పెద్ద పండుగగా జరుపుకునేది చౌడేశ్వరి దేవి జాతర ఉత్సవాలు. ఇప్పటికే పురపాలక వర్గం అధికారులు, చౌడేశ్వరి దేవి ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మూడు రోజులపాటు జరిగే ఉత్సవాలకు పెబ్బేరు ఉమ్మడి మండలం తో పాటు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పలు ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారి మొక్కులు తీసుకుంటారు.

ఉత్సవాలు ఇలా : 9వ తేదీ శుక్రవారం సాయంత్రం 4 గంటల కు శ్రీ వేణుగోపాల స్వామి ఊరేగింపు తొ ఉత్సవాలు ప్రారంభమవుతాయి. శనివారం మధ్యాహ్నం చౌడేశ్వరి దేవి గంగ స్నానం, అదే రోజు రాత్రి 11 గంటల నుండి తెల్లవారే వరకు అమ్మవారి పల్లకి సేవ, జ్యోతుల ఊరేగింపు నిర్వహిస్తారు. ఆదివారం ఉదయం ఎనిమిది గంటల నుండి సోమవారం రాత్రి 8 గంటల వరకు శ్రీ చిన్న చౌడేశ్వరి దేవి గుడి దగ్గర అమ్మవారిని భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరిస్తారు.





జాతర : పెబ్బేరులో శ్రీ చౌడేశ్వరి దేవి ఉత్స వాల్లో భాగంగా పెద్ద జాతర జరుగుతుంది. అన్ని రకాల వ్యాపార దుకాణాలు ఇప్పటికే ఏర్పాటు చేశారు. పది రోజులపాటు జాతర కొనసాగుతుంది. పట్టణంలో రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు.

క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు

చౌడేశ్వరి దేవి జాతర ఉత్సవాల సందర్భంగా క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కబడ్డీ, వాలీబాల్ పోటీలతోపాటు పిపీఎల్ 14 ఎడిషన్ క్రికెట్ పోటీలు తొమ్మిది రోజులపాటు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నాటికలు ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తారు.

వాహనాల దారి మళ్లింపు

చౌడేశ్వరి దేవి ఉత్సవాలకు అమ్మవారిని దర్శించుకునేందుకు ఆదివారం, సోమవారం రోజున వేలాదిగా భక్తులు వచ్చి అమ్మవారి మొక్కులు తీసుకుంటారు. అందుకోసం పోలీసులు వాహనాలను దారి మళ్ళిస్తారు. పెబ్బేరు నుండి వనపర్తి రహదారి పై రాకపోకలు జూరాల ప్రధాన ఎడమ కాలువ నుండి, జర్నలిస్ట్ కాలనీ, సంత స్థలం మీదుగా ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలు సాగనున్నాయి. అందుకు పురపాలక అధికారులు, పోలీసులు ఏర్పాట్లు చేశారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ఏర్పాట్లను సిద్ధం చేశారు.